


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 19 ఏప్రిల్ 2025 పేజీలు 11


## నియోజకవర్గంలోని 64 చెరువులను సుందర శోభితవనాలుగా తీర్చిదిద్దుతున్నాము



ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను సుందర శోభితవనాలుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.శుక్రవారం మియాపూర్ లోని పటేల్ చెరువు, గుర్నాథమ్ చెరువు, మక్తా మహబూబ్ పెట్‌లోని మిగతా 3లో

బిఎన్ రెడ్డి నగర్ శివారు కాలనీలలో

## పర్యటించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి

- రాచకాలువ సర్వే పూర్తి చేయిస్తాం
- డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులు ప్రారంభిస్తాం
- శివారు కాలనీల డ్రైనేజీ సమస్యను పరిష్కరింప చేస్తాం
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి లోని శివారు కాలనీలలో రాచకాలువ, డ్రైనేజీ ట్రంక్ లైన్ నిర్మాణం కోసం రెవిన్యూ ఇరిగేషన్, జలమండలి అధికారులతో కలిసి ఎల్బీనగర్ నియోజకవర్గం శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి శుక్రవారం బిఎన్‌రెడ్డినగర్ శివారు తూర్పు 21 కాలనీలలోని రాచకాలువ గుండా పర్యటించారు. మిగతా 3లో

## గ్రూప్1 పరీక్ష అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలి : ఆర్.క్రిష్ణయ్య




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః

గ్రూప్1 పరీక్షా అవకతవకల ఫలితాలపై సీబీఐ విచారణ జరపాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.క్రిష్ణయ్యమ డిమాండ్ చేసారు. ఇందిరాపార్కు వద్దగల ధర్నా చౌక్‌లో గ్రూప్1 అభ్యర్థులతో కలసి ఆయన ,అభ్యర్థులకు సంఘీభావం తెలిపారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్రూప్1 పరీక్షలు తిరిగి నిర్వహించాలని కోరారు. ఈ ధర్నాలో ఆర్.క్రిష్ణయ్యతో పాటు నీల వెంకటేశ్, గుజ్జసత్యం, జనార్ధన్, సతీశ్, రాందేవ్, పృథ్వీ,సుధాకర్,నరేందర్, రవి యాదవ్, లింగం ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

రజతోత్సవాలకు భారీగా తరలివెళ్దాం...

## ఐకమత్యాన్ని చాటుదాం



మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు కుత్బుల్లాపూర్ నుంచి బీఆర్‌ఎస్ సైనికులు భారీగా తలలి వెళ్ళి, మన ఐకమత్యాన్ని చాటుదామని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. మిగతా 3లో




# ఛలో వరంగల్‌కు ఇంటికి ఒక్కరు తరలి రావాలి

## శేరిలింగంపల్లిలోని పలు ప్రాంతాల్లో సభపై రవీందర్ యాదవ్ వాల్ రైటింగ్స్ ప్రచారం




చందానగర్,మేజర్ న్యూస్ : భారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అత్యంత ఘనంగా జరగబోయే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని శేరిలింగంపల్లి భారాస సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఛలో వరంగల్.. జై కేసీఆర్ అంటూ రాసిన వాల్ రైటింగ్స్ లో స్వయంగా పాల్గొని రాశారు. రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ప్రతిఒక్కరిని కోరుతున్నానని వెల్లడించారు. తెలంగాణ కోసం నిరంతరం పోరాడే పార్టీగా భారాసకు ప్రజల గుండెల్లో నిలిచిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్ని కావన్నారు. బంగారు తెలంగాణను నాశనం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చేసే నిరంకుశ పాలనపై భారాస పోరాటం చేస్తుందన్నారు. ఈ నెల 27న నిర్వహించబోయే సభతో ప్రభంజనం సృష్టించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ జనంలోకి రాక కోసం ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. అధికారంలో భారాస లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. తెలంగాణ ప్రజల కోసం అనునిత్యం ఆలోచించే పార్టీ భారాస మాత్రమేనన్నారు. జాతీయ పార్టీలకు తెలంగాణ పట్ల చిత్తశుద్ధి ఉండదని వెల్లడించారు. తెలంగాణ కోసం ఏర్పడిన భారాస రజతోత్సవ సభను విజయవంతం చేసి.. కాంగ్రెస్ పై పోరుబాటకు సిద్ధం కావాలని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ నేతల అపూర్వ కలయిక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కార్పొరేటర్ జి. మహాలక్ష్మి రామన్ గౌడ్ ఇతర కాంగ్రెస్ నేతలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో నగర అభివృద్ధిపై జరుగుతున్న ప్రణాళికలు, ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న ఆదరణ పై చర్చించారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో అత్యధిక సీట్లను గెలుచుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా వారు మీనాక్షి నటరాజన్ ను శాలువాతో సత్కరించి తమ అభిమానాన్ని చూపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# సందడి చేసిన ఐశ్వర్య రాజేశ్



అమీర్ పేట,మేజర్ న్యూస్: కనక వస్త్ర సిల్క్స్ ప్రారంభోత్సవంలో సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఫేమ్ ఐశ్వర్య రాజేశ్ సందడి చేశారు.ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన ఐశ్వర్య షోరూంను శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా డైరెక్టర్లు పోతంశెట్టి శ్రీనివాసులు,మాతురి పవన్ కుమార్,జున్నా రోహిత్ రెడ్డి, బి.నాగశ్రీ మాట్లాడుతూ తమ వస్త్ర షోరూం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఐశ్వర్యకు ధన్యవాదాలు తెలిపారు.కాంచీపురం పట్టు చీరలు, ఇతర వెరైటీలు అన్నింటినీ ఒకే చోటకు చేర్చామని తెలిపారు.సాంప్రదాయ వస్త్రధారణకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.నటి ఐశ్వర్య రాజేశ్ మాట్లాడుతూ కనక వస్త్ర సిల్క్స్ లో ఉన్న చీరలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు.మహిళల మదిని దోచే కలెక్షన్స్ ఇక్కడ ఉన్నాయని తెలిపారు. నగరంలోని మహిళామణులకు ఎంతగానో నచ్చుతాయని ధీమా వ్యక్తం చేశారు.

### ఘనంగా భూనిలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



దుండిగల్ మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని శ్రీ శ్రీనివాస అభయాంజనేయస్వామి దేవస్థానం నందు శుక్రవారం శ్రీ భూనిలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలలో మాజీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమ కుమార్ తో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు శ్రీనివాసుడి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు, మోరంపూడి శ్రీనివాస్ రావు, ఎ వి రావు, ఆది, సురేష్, రవీంద్ర బాబు, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి బత్తుల చిరంజీవి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిరా, ఎస్సీ సెల్ చైర్మన్ దాసరి మహేష్, మౌళి, మేడ శ్రీనివాస్, వీరబాబు, ఆదిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మద్ది నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నవాబు మీర్ నసీర్ అలీఖాన్‌కు ప్రతిష్ఠాత్మక ఏషియావన్ డిప్లొమాటిక్ ఎక్సలెన్స్ అవార్డు



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: భారత్-కజకిస్తాన్ మధ్య వాణిజ్యం, పర్యాటకం, సాంస్కృతిక సంబంధాలను గణనీయంగా మెరుగు పరిచినందుకు డాక్టర్ నవాబు మీర్ నసీర్ అలీఖాన్‌కు 2024-25 ఏషియావన్ డిప్లొమాటిక్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. హైదరాబాద్‌లో కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ కాన్సుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 25వ ఏషియన్ బిజినెస్ అండ్ సోషల్ ఫోరమ్‌లో, సౌదీ అరేబియా, ఇండియా, థాయిలాండ్ 20 సమ్మిట్ (ఎస్ఐటీ20) సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేశారు. డాక్టర్ అలీఖాన్ తరపున కజకిస్తాన్ రాయబార కార్యాలయం రెండో కార్యదర్శి, సీనియర్ దౌత్యవేత్త యెర్మెక్ ఐట్మాగంబెటోవ్ ఈ అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ హెల్త్‌కేర్ వ్యవస్థాపకుడు డాక్టర్ జేసీ చౌదరి, ఆకాష్ హెల్త్‌కేర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆశిష్ చౌదరి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. డాక్టర్ అలీఖాన్ 2021 నుంచి కజకిస్తాన్‌తో సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య సహకారాన్ని ప్రోత్సహిస్తూ, రాజనీతి సంబంధాలను మరింత బలపరుస్తున్నారు.

# ఇండియన్ ఆయిల్‌కు స్కోచ్ గోల్డ్ అవార్డు

### - ఎక్స్‌ట్రాపవర్ ఫ్లీట్ కార్డ్ లాయల్టీ ప్రోగ్రామ్‌కు..



జూబ్లీహిల్స్‌న్యూస్: ఇండియన్ ఆయిల్ ప్రముఖ ఎక్స్‌ట్రాపవర్ ఫ్లీట్ కార్డ్ లాయల్టీ ప్రోగ్రామ్‌కు డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ - బిజినెస్ ప్రాసెస్ ట్రాన్స్ఫర్మేషన్ విభాగంలో స్కోచ్ గోల్డ్ అవార్డు 2025 లభించింది. ఈ పురస్కారాన్ని వందో స్కోచ్ సమ్మిట్ సందర్భంగా స్కోచ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ అధ్యక్షులు సమీర్ కోచర్ ఇండియన్ ఆయిల్ బృందానికి అందజేశారు. రవాణా, లాజిస్టిక్స్ రంగాల్లో వినియోగదారులకు అనుకూలమైన డిజిటల్ పరిష్కారాలు అందించడంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఇచ్చారు. ఫ్లీట్ ఆపరేటర్ల కోసం రూపొందించిన ఈ ప్రోగ్రామ్ ఇంధన నిర్వహణను సురక్షితంగా, సులభంగా, పారదర్శకంగా చేసే సాంకేతిక వేదికగా విస్తరించింది. ఎక్స్‌ట్రాపవర్ ఫ్లీట్ కార్డ్ ప్రోగ్రామ్ దేశవ్యాప్తంగా లక్షలాది ఫ్లీట్ ఆపరేటర్లకు విశ్వసనీయ పరిష్కారంగా కొనసాగుతోంది. రియల్ టైమ్ నియంత్రణ, అదనపు లాభాలు, వినియోగంలో పారదర్శకత తదితర లక్షణాలు ఈ ప్రోగ్రామ్‌ను ప్రత్యేకంగా నిలబెట్టాయి. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక పురస్కారాలలో ఒకటిగా స్కోచ్ అవార్డులు నిలిచాయి. ఇవి పాలన, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, సామాజిక రంగాల్లో విశిష్టతను గౌరవిస్తాయి. ఇండియన్ ఆయిల్ ఎంపిక నియమిత దశల మూల్యాంకన ప్రక్రియలోని చివరి ప్రవేశ ప్రదర్శన మార్చి 11, 2025న జరిగింది. ఈ సంవత్సరం ఈ అవార్డుల కోసం ప్రముఖ బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు, సాంకేతిక కంపెనీలు, ప్రైవేట్ రంగ సంస్థలు పాల్గొన్నాయి.

# లైబ్రరీ ఉద్యోగి సుకేశ్‌కు అండగా టీఎన్జీవో!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ ఆదేశాల మేరకు అధ్యక్షులు మర్రం జగదీశ్వర్,ప్రధానకార్యదర్శి ఎస్ ఎం హుస్సేని ముజీబ్ టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అధ్యక్షులు విక్రం కుమార్, కార్యదర్శి కురాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కేఆర్ రాజ్‌కుమార్,ఎగ్జిక్యూటివ్‌సభ్యులు లైబ్రరీకి వచ్చి సిటీసెంట్రల్ లైబ్రరీ కార్యదర్శి పద్మజతో లైబ్రరీ ఉద్యోగి పి.సుకేశ్ సమస్యపై చర్చించారు.ఇతర సమస్యలపై చర్చించారు.కార్యదర్శి పద్మజ సానుకూలంగా స్పందిస్తూ సమస్యపరిష్కారమవుతుందని హామీ ఇచ్చారు. సెంట్రల్ లైబ్రరీ కార్యదర్శిపద్మజను టీఎన్జీవో ప్రతినిధులు పూలబోకేతో సత్కరించారు.టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అధ్యక్షులు విక్రం కుమార్, సెక్రటరీ కురాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కేఆర్ రాజ్‌కుమార్,టీఎన్జీవోస్ యూనియన్ సెంట్రల్ స్పోర్ట్స్ సెక్రటరీ బి.శంకర్, టీఎన్జీవోస్ యూనియన్‌హైదరాబాద్ పబ్లిక్ సెక్రటరీ వైదిక్ శాస్త్ర,ముకీద్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సిటీ సెంట్రల్ లైబ్రరీ సెక్రటరీ వరప్రసాద్,అసోసియేట్ ప్రెసిడెంట్ మహేందర్,ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఐటీఐ సత్యనారాయణ,సాహితీ, శ్రీదేవి,పెన్షన్ పేమెంట్ రాంరెడ్డి,శేఖర్,స్కూల్ ఎడ్యుకేషన్ రమేశ్, రతన్,సాయి,సూర్య,శివ,ఎగ్జిక్యూటివ్ విభాగం సభ్యులు, ఇతర ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈమేరకు టీఎన్జీవోస్ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

## ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




హయత్ నగర్, మేజర్ న్యూస్: పోస్టర్ ఆవిషఅఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) హయత్‌నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మే 15న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరగబోయే 17వ జాతీయ మహాసభల పోస్టర్లను మండల కార్యదర్శి మర్రి శోభన్ అధ్యక్షతన డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ మహాసభలు దేశ యువత సమస్యలపై, భవిష్యత్ కార్యాచరణపై చర్చించే అత్యంత ప్రాముఖ్యతగల వేదికగా నిలవనున్నాయన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ శేషరాజుపల్లి శ్రీదేవి, ఎఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న, మండల నాయకులు పాల్గొన్నారు.

# బిఎన్ రెడ్డి నగర్ శివారు కాలనీలలో పర్యటించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 2023 సాధారణ ఎన్నికలకు ముందు బిఎన్‌రెడ్డినగర్ శివారు 21 కాలనీల డ్రైనేజీ లైన్ల కోసం దాదాపు 6 కోట్ల రూపాయలు మంజూరు చేసి శంఖుస్థాపనలు చేస్తే అవి శిలాఫలకానికే పరిమితం అవుతాయని, ఎన్నికల స్టంట్ అని విమర్శించిన మధు యాష్కి లచ్చిరెడ్డిలు నేడు తాను మంజూరు చేయించిన పనుల దగ్గర ఫోటోలు దిగి షో చేస్తున్నారని విమర్శించారు. డ్రైనేజీ ఔట్‌లెట్ పోయే దారి లేక పనులు జక్కిడి రామస్వామి రెడ్డి కాలనీ వరకే నిలిచి పోవడం జరిగిందని, కార్పోరేటర్ లచ్చిరెడ్డి డ్రైనేజీ ఔట్ లెట్ కోసం ప్రయత్నం చేయకపోగా మేమే డ్రైనేజీ పనులు ఆపుతున్నామని కాలనీలలో తప్పుడు ప్రచారం చేస్తున్నాడని, గత సంవత్సర కాలంగా డ్రైనేజీ ఔట్‌లెట్ కోసం మేము తీవ్ర ప్రయత్నం చేసి పురాతణమైన రాచకాలువ గుర్తించి ఈ కాలువ గుండా ట్రంక్ లైన్ వేద్దామని మేము ప్రణాళిక చేస్తుంటే కార్పోరేటర్ లచ్చిరెడ్డి అక్రమ వసూళ్లకు తెరలేపి తన అండదండలతో అనేక చోట్ల రాచకాలువ మీద అక్రమ కట్టడాలు ప్రోత్సహించిన విషయం వెలుగులోకి వచ్చిందని త్వరలోనే అందరి బండారాలు బయట పెడుతామని రాచకాలువ పైన ఉన్న కట్టడాలన్ని హైడ్రా దృష్టికి తీసుకువెల్లి కూల్చి వేయిస్తామని సుధీర్‌రెడ్డి హెచ్చరించారు. ఎమ్ఆర్ఓ, సర్వేయర్, ఆర్.ఐ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా ఇట్టి రాచకాలువ సర్వే మొత్తం పూర్తి చేస్తారని రెండుమూడు రోజుల్లో మార్కింగ్ చేసి డ్రైనేజీ ట్రంక్ లైన్ ప్రారంభిస్తామని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, జి.యం రాజగోపాల్, మండల సర్వేయర్ జ్యోతి, ఇరిగేషన్ డి.ఈ శుక్లజా, ఏ.ఈ సతీష్, కాలనీ అధ్యక్షులు మనోజ్ గౌరిశెట్టి, శ్రీశైలం, ఆవుల రమేష్, రాజుగౌడ్, సూర్య నాయక్, రాముునాయక్, నర్సిరెడ్డి, లక్ష్మీపతి, కాలనీల నాయకులు దయాకర్, సంజీవరెడ్డి, యాదగిరిరాజు, సురేష్, శేఖర్, రవి, బిఆర్ఎస్ నాయకులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్, దయాకర్ ముదిరాజ్, రషీద్, సంత్ సేవాలాల్ బంజారా దళ్ నాయకులు రామ్‌కోటి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని 64 చెరువులను

# సుందర శోభితవనాలుగా తీర్చిదిద్దుతున్నాము

**మొదటిపేజీ తరువాయి...** పెద్దకుడి చెరువు, రామసముద్రం కుంట చెరువు, నాయనమ్మ కుంట చెరువులను,చందానగర్ డివిజన్ లోని రేగుల కుంట చెరువు,మసీదు బండ లో గల కుడికుంట చెరువులను నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెరువులకు పునర్జీవనంలో భాగంగా సుందరీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం చేస్తున్నామని తెలిపారు.కుడి కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించమని చెరువును తర్వలోనే సుందరీకరిస్తామని అన్నారు. కాలనీ వాసులు కూడా సహకరించి చెరువుల వద్ద చెత్తాచెదారం వేయకుండా శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రజతోత్సవాలకు భారీగా తరలివెల్దాం...

# ఐకమత్యాన్ని చాటుదాం

**మొదటిపేజీ తరువాయి...** శుక్రవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కార్యాలయలో వారి ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకలు, భారీ సభ విజయవంతం చేయటానికి బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రస్థాయిలో ఉందని, రాష్ట్రంలో ఎక్కడ చూసిన రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పుట్టి, రాష్ట్రాన్ని సాధించిన పది సంవత్సరాలలోపే బంగారు మయంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ కే దక్కిందన్నారు. ఇంతటి ఘన కీర్తి దక్కించున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేళ కలిసి కట్టుగా బయల్దేరి వెల్దామని ఐక్యతను చాటుదామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, ఆగం రాజు, రవి కిరణ్, బాలాజీ నాయక్, రాఘవేంద్ర రావు, పెద్ది రెడ్డి సుజాత, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, ఎన్ఎంసి యువజన విభాగ అధ్యక్షులు ప్రవీణ్, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, యువజన విభాగ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ని శుక్రవారం కాప్రా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామీ ఆలయ నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామీ వారి చిత్రపటాన్ని బహుకరించారు.ఈసందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అన్ని విధాల సహయ సహకారాలు అందజేస్తానని అన్నారు.మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి దాన్వల్ రెడ్డి తదితరులు కలసిన వారిలో ఉన్నారు.
కాప్రా :మేజర్ న్యూస్



## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విజయవంతం చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుడు మలక్‌పేట్ సుధాకర్

మలక్పేట్, మేజర్ న్యూస్: తెలంగాణ స్వరాష్ట్రం కోసమే ఏర్పడి దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి పదేళ్ల లో రాష్ట్రాన్ని దేశంలో అగ్ర భాగాన నిలిపిన బీఆర్ ఎస్ పార్టీ 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా జరుగుతున్న బీఆర్ ఎస్ పార్టీ రజతోత్సవాలను విజయవంతం చేద్దామని తెలంగాణ ఉద్యమకారుడు సుధాకర్ (సుదర్శన్) పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ గారి నాయకత్వంలో బీ ఆర్ ఎస్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదన్నారు. అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ఘోరంగా విఫలం అయిందన్నారు. అందుకే తెలంగాణ ప్రజలు మళ్లీ కెసిఆర్ వైపు చూస్తున్నారన్నారు. ఎంతోమంది త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నదని, ఏ ఒక్క వర్గం కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో సంతోషంగా లేరన్నారు.

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL- CUM- III ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD
O.P. No. 1059 OF 2023
Between:-
Amgoth Shankar Naik & others
... Petitioners
AND
Badaragama Raju and others
...Respondents
To,
1.Badaragama Raju S/O Badaragama Laxman Occ: owner of the Crime Vehicle permanently residing at R/o H NO.1-64/A, Anathasagar village, Narayankhed Mandal,Sanga Reddy district, presently residing at R/O H-No.3-104/ 55,Goutham Nagar Pantancheru, Sanga Reddy district, R1
3.Gandla Gnaneshwar S/o Gandla Ramulu@ Ramakrishna Aged about: 22 years, Occ: Private Job, R/o Mangalpet Village, Narayankhed Mandal, Sangareddy ...R3

NOTICE

Please take notice that the above O.P. is filed against you and others for grant of compensation and the above case is posted for your appearance on 24-04-2025 at 10:30 a.m. in person or by an Advocate, failing which the case will be decided on merits in your absence.
// BY ORDER OF THE COURT //
SHALINI ADVERTISING AGENCY
ADDRESS:
PLOT NO.22,H.NO.4-457/1/1, NEAR LYCEUM SCHOOL, NEW BALAJI NAGAR, MEERPET, SAROORNAGAR(M),HYDERABAD.-500097
CELL NO.7396944368

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: SECUNDERABAD
O.S. NO: 308 OF 2025
BETWEEN:
Sri. Jagdeep Singh ..Plaintiff
AND
The Tahsildar& All Concerned .Defendants
To
All Concerned
Please take the notice in O.S No: 308 of 2025 filed by the Plaintiff Sri. Jagdeep Singh before the Hon'ble I Junior Civil Judge, City Civil Courts, at Secunderabad. You are hereby summoned to appear before this Hon'ble Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the O.S on 05th May, 2025 i.e., 05-05-2025 at 10.30 A.M.
(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/-M. GOWRI DEVI,
Advocates & Associates,
# 24, 4-3-72/1/27, T.L. Kapadia Apts.
Kandaswamy Lane, Sultan Bazar,
Hyderabad - 500 001.
Ph. 9848146963

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE, AT: HYDERABAD
O.S.No. 1606 of 2025
Between:
Gadepaga Daniel& others
...Plaintiffs
AND
1. The Tahsildar Nampally Mandal Hyderabad.

2. All concerned ...Defendants

NOTICE

To,
All Concerned,
Takeout Notice in the case vide O.S. No. 1606 of 2025 filed by the Plaintiffs against you i.e., All Concerned (Defendant No. 2) for DECLARATION OF LEGAL HEIRS and your hereby required to appear on 09-06-2025 at 10:30 a.m. before the Honorable XX JUNIOR CIVIL JUDGE, at HYDERABAD, for your appearance without failed.
// BY THE ORDER OF HON'BLE COURT //
Sd/-MOHD. BARKAT ALI,
ADVOCATE
Office at: 3-5-854/1,
Hyderguda, Hyd-29.
Cell: 9866696887

IN THE COURT OF HONBLE II ADDL JUNIOR CIVIL JUDGE-Cum- VI ADDITIONAL METROPOLITAN MAGISTRATE :: MEDCHAL-MALKAJGIRI DISTRICT
At: L B Nagar
O.S. NO: 384 OF 2025
Between:
Smt. JULURI RAMESH & OTHERS
......Plaintiffs 1 to 4
And
THE TAHSILDAR MEDIPALLY MANDAL & ALL CONCERNED ...Defendants 1 & 2
To All Concerned
That the above-named plaintiff was filed the above suit for declaration to declare them as Class I Legal Heir of deceased LateJULURI ANDALU who died intestate Dated 29.04.2021 Against you and another, said suit is posted on 08.05.2025 for objections. If any person or persons is /are having any objections may appear before the Hon'ble Court on dtd 08.05.2025 at 10:30 AM. Either in person or through an Advocate. Failing which the matter will be decided as per law in your Absence.

SCHEDULE OF PROPERTY:

All that the Residential Flat No.203, in Second Floor, of "CSCNIVAS",having plintharea 900 Sft, (including common area andwall thickness & including car parking area), together with undivided share of land in above said plot admeasuring area31.93 Square Yards, equivalent to 26.69 Square Metres, out of area 511 Square Yards, equivalent to 427.25 Square Metres, being constructed on Dismantled H.No.6-109, Old H.No.4-97/1,inSurvey No.76, Situated at Peerzadiguda municipality (Than Village and Gram Panchayth), Medipally mandal (Than Ghatkesar Mandal), Medchal-Malkajgiri District (Than Ranga Reddy District), and boundedas follows:

BOUNDARIES OF THE ENTIRE LAND

NORTH : NEIGHBOUR'S LAND, SOUTH : 30' WIDE ROAD, EAST : NEIGHBOUR'S LAND. WEST : NEIGHBOUR'SLAND

BOUNDARIES OF THE FLAT NO. 203 IN SECOND FLOOR

NORTH: OPEN TO SKY SOUTH: CORRIDOR &STAIR CASE EAST: CORRIDOR & LIFT WEST:OPEN TO SKY
//By Order of the court//
Dated 18.04.2025
Advocate on record of the suit:
SD/- **Y. BHARATH** Advocate
Ho.No: 2-81/59/43 Dwarakanagar phase 1,
Chengicherla, Hyderabad 500098,
Ph:9618214652,

## సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

### చలివేంద్రం ప్రారంభోత్సవంలో సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం, మేజర్‌న్యూస్‌ఃసమాజ హితం ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించి తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తద్వారా మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్, టిడిపి నాయకులు గద్దె విజయ్‌నేత ఆకాంక్షించారు. స్వర్గీయ జి.వి చలపతి రావు జ్ఞాపకార్ధం వారి సతీమణి జీ.వి శ్రీ దేవి సహకారంతో బిఎన్‌రెడ్డినగర్ ఆటోస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా మజ్జిగతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలలో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే వేసవిలో బాటసారులు, కాలనీల వాసుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీ, 8 వి రోడ్, బ్యాంక్ కాలనీ, బిఎన్‌రెడ్డినగర్ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేశానన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు బాధ్యతగా స్వీకరించి ప్రతి ఒక్కరు తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రావు, అశోక్, రాములు, మనీష్, రాజు, హరి, బాలక్రిష్ణ, బిఎన్‌రెడ్డినగర్ ఆటో స్టాండ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతుల మీదుగా "దళిత రత్న" అవార్డుల ప్రదానం



కొంపల్లి మేజర్ న్యూస్ : దళితుల అభ్యున్నతి కోసం చేసిన కృషికి గాను తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి సమస్త ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ప్రధానం చేసే "దళిత రత్న" అవార్డులకు ఎంపికైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు సామాజిక కార్యకర్తలకు గురువారం సాయంత్రం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న దళిత నాయకులను అభినందించారు. మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రధానోత్సవ కార్యక్రమంలో సబ్ డివిజన్ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్ మేకల నాగేష్, దళిత రత్న అవార్డులకు గ్రహీతలు డప్పు రామస్వామి, జోగు వెంకట్, బండ మహేందర్, అమృతయ్య, యు.అబ్రహం, కె.నాగులు, ఉప్పలయ్య, యేసు తదితరులు పాల్గొన్నారు.



గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని బంజారాహిల్స్ డివిజన్ రోడ్ నెంబర్ 12 బంజారాహిల్స్ లో గల శరన్ చర్చ్ లో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
మేజర్ న్యూస్/ హైదరాబాద్

## కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి : పాలబిందెల శ్రీనివాస్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పట్టణాలలో నిరంతరం పారిశుధ్యం పనులు చేసే కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని పాలబిందెల శ్రీనివాస్ అధికారులను కోరారు. శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేసే కార్మికుల జీతం వెంటనే వెయ్యాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేసే సిబ్బందికి, ఉద్యోగులకు ప్రతి నెల ఏడవ తేదీన పడవలసిన జీతాలు ఇప్పుడి వరకు పడకపోవడంతో బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఏర్పడ మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం సమయం ముగిసిన సందర్భంగా మున్సిపల్ నుండి నేరుగా బ్యాంక్ కు పడవలసిన జీతాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కోశాధికారి వద్దకు వెళ్లి రావడం వల్ల ఆలస్యం జరుగుతుందని అన్నారు. రెక్కడితే గాని డొక్కాడని కార్మికులు ప్రతి నెల వారి జీతం ఆలస్యంగా ఇస్తే వారు ఎలా బ్రతకాలని ప్రభుత్వని ప్రశ్నించారు. వెంటనే సమస్యను పరిష్కరించి కార్మికులకు జీతాలు ఇవ్వాల్ని వారు డిమైండు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దుర్గయ్య, యాదయ్య, నర్సమ్మ, సత్తమ్మ, యాదమ్మ, పుషమ్మ, కృష్ణ, రాజు, నాగయ్య, జీతయ్య, పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



హయత్ నగర్, మేజర్ న్యూస్: పోస్టర్ ఆవిషఅఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) హయత్‌నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మే 15న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరగబోయే 17వ జాతీయ మహాసభల పోస్టర్లను మండల కార్యదర్శి మర్రి శోభన్ అధ్యక్షతన డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ మహాసభలు దేశ యువత సమస్యలపై, భవిష్యత్ కార్యాచరణపై చర్చించే అత్యంత ప్రాముఖ్యతగల వేదికగా నిలవనున్నాయన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ శేషరాజుపల్లి శ్రీదేవి, ఎఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న, మండల నాయకులు పాల్గొన్నారు.

## జీవితంలో మానవతా విలువలను పాటించాలి : డాక్టర్ కేఏ పాల్





సనత్ నగర్,మేజర్ న్యూస్: జీవితంలో ప్రతిఒక్కరూ మానవతా విలువలను పాటించాలని ప్రముఖ మత బోధకుడు డాక్టర్ కేఏ పాల్ అన్నారు.గుడ్ ఫ్రైడే సందర్భంగా సనత్ నగర్ క్రిస్టియూత్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన క్రాస్ ర్యాలీకి ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.అందరితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేఏ పాల్ మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రేమ, శాంతి, మానవత్వాన్ని బోధించారని అన్నారు. ఆయన చూపిన బాటలో ప్రతిఒక్కరూ నడవాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సోదర భావం నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎం.గెర్షోన్ ప్రకాశ్, రెవ ఎ.శ్రీనివాస్,పాస్టర్ కెజె క్లెమెంట్, జవహర్ కెనెడీ, రాజ్ గోపాల్, కెసి నిస్సి జాషువా, కె.సనీల్,బెంజమిన్ డబ్బేట,జిబీ జాన్సన్, డేవిడ్ రాజ్,ఇతర చర్చి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, అవినీతి రహిత పాలన ఒక్క బీజేపి పార్టీతోనే సాధ్యం



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ప్రజలే తన భలంగా భావించి దేశ రక్షణ, అభివృద్ధికి పెద్ద పీట వేస్తు ముందుకు సాగుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి మనమందరం అండగా నిలువాల్సిన అవసరముందని బీజేపి పార్టీ రహ్మత్‌నగర్ డివిజన్ అధ్యక్ష్యులు తంగెళ్ళపల్లి లక్ష్మణ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్ష్యులు జేపీ నడ్డా పిలుపు మేరకు డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో కమలం పార్టీ నాయకులు శుక్రవారం ' గావ్ చలో ' కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు లక్ష్మణ్ పార్టీ నేతలతో కలిసి ఇంద్రానగర్‌లో ఇంటింటికి వెళ్లి బీజేపి పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు రూపొందించుకున్న కార్యచరణను వివరిస్తు దేశంలోని ప్రజల సంక్షేమం ఎంత ముఖ్యమో దేశ రక్షణా అంతే ముఖ్యం ఆ దిశగా పాలన సాగిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి మనందరం అండగా నిలువాలని విజ్ఞప్తి చేస్తు కర పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొలను సత్యనారాయణ, రాందారి బాబు, లక్క మహేష్ , రవి, శివ, రామకృష్ణ , గోపాల్, లావణ్య, శైలజ, అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నగర గ్రంథాలయ కార్యదర్శిని కలిసి సమస్యలను వివరించిన టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టిఎన్‌జివోస్ యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీల ఆదేశాలమేరకు గురువారం టిఎన్‌జివోస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్‌కుమార్,జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్‌ల ప్రతినిధి బృందం ప్రత్యేకంగా నగర గ్రంథాలయ సంస్థ సెక్రెటరి పద్మనుకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఇదే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పి.సుఖేష్‌కుమార్‌కు సంబంధించిన విషయంపై,ఉద్యోగులకు సంబంధించిన ఇతర సమస్యలను సిటీ సెక్రెటరికి విన్నవించారు. అందుకు నగర కార్యదర్శి సానుకూలంగా స్పందించి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. నగర కార్యదర్శిని కల్సిన వారిలో బి. శంకర్, వైదిక్,ముఖీమ్,వరప్రసాద్,మహేందర్,సత్యనారాయణ, సాహితి, శ్రీదేవి, రాంరెడ్డి,శేఖర్,రమేష్,రతన్,సాయి,సూర్య,శివ తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న న్యూ జెర్సీ కూచిపూడి కళాకారిణి నృత్యం





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా న్యూ జెర్సీ నుండి విచ్చేసిన కూచిపూడి కళాకారిణి నీలిమ రాజు తన ప్రదర్శనలో కృష్ణ పంచకం, నారాయణీయం, వీక్షేదా దేవ దేవం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. సంచలన స్కూల్ అఫ్ డాన్స్ నాట్య గురువు పద్మ కళ్యాణ్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మూషిక వాహనం, గంధము పూయరుగా, జనుత శబదం, చిన్న వినాయక కౌతం, జయ జయ దుర్గే, నీల మేఘ శరీర, దశావతారం అంశాలను కృతిక, కుందన, శాన్విక , శ్రీలత, సహస్ర, వన్య, నేత్ర, ఉష శ్రీ, సాహితి , ఆశ్రిత, చక్రికా, రిధి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# మహేంద్ర హిట్స్‌లో రిజర్వాయర్ నిర్మాణానికి రూ. 14 కోట్ల 95 లక్షలు నిధులు మంజూరు

**-ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ నాయకులు -అపర భగీరధుడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి : కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మహేంద్ర హిట్స్‌లో వాటర్ రిజర్వాయర్ నిర్మాణానికి రూ 14 కోట్ల 95 లక్షలు మంజూరు కావడంతో శుక్రవారం గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఆధ్వర్యంలో గౌతంనగర్ లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి బీఆర్ఎస్ శ్రేణులు పాలాభి షేకం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అపర భగీర ధుడన్నారు. వాటర్ రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు మంజూ రు చేయించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి ఆమె కృతజ్ఞత లు తెలిపారు. గౌతంనగర్ డివిజన్ లో ఉన్న 33 కాలనీలకు 5 ఎంఎల్ నీటిని అందించడానికి ఈ రిజర్వాయర్ నిర్మాణం చేప డుతున్నట్లు చెప్పారు. ఈ రిజర్వాయర్ మంజూరుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎంతో కృషి చేశారని ఆమె తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. త్వరలోనే మహేంద్ర హిల్స్ లో వాటర్ రిజర్వాయర్ నిర్మాణ పనులు ప్రారంభం కాబోతున్నా యని ఆమె తెలిపారు. త్వరగా దీని నిర్మాణం పూర్తి చేసి తద్వారా గౌతంనగర్ డివిజన్ లో ఉన్న 33 కాలనీలకు 5 ఎంఎల్ నీటిని అందిస్తామని చెప్పారు. నూతనంగా వాటర్ రిజర్వాయర్ మంజూరు చేపడుతుండటం వల్ల 33 కాలనీలలో నీటి సమస్య తీరబోతుందని స్థానిక ప్రజలు అంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నాం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కొంపల్లి, మేజర్‌న్యూస్‌: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు శుక్రవారం దుందిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. పలు రకాల సమస్యలను ఎమ్మెల్సీకి వివరించి పరిష్కరించాలని కోరగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, సమస్యలను తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ఏడాదిపాటు దేశవ్యాప్తంగా భూదాన ఉద్యమ వజ్రోత్సవాలు

- భూదాన భూ దాత వెదిరె రామచంద్ర రెడ్డి కుటంబసభ్యుల పేరట భూదాన భూములు అమ్ముకునే వారిపై న్యాయపరమైన చర్యలు చేపట్టాలి
- తెలంగాణ భూదాన యజ్ఞ బోర్డు ను ఏర్పాటు చేయాలి
- భూదాన భూములు అన్యాక్రాంతం కాకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదే
- తెలంగాణ మిగిలి ఉన్న భూదాన భూములను భూమిలేని నిరుపేదలకు పంచాలి
- అఖిల భారత సర్వోదయ మండలి జాతీయ అధ్యక్షులు వెదిరె అరవింద్ రెడ్డి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ ఆధ్యాత్మిక వారసుడు ఆచార్య వినోబా భవే భూమిలేని గ్రామీణ నిరుపేదలలో సాధికారతను తీసుకరావడంకోసం ఏప్రిల్ 18, 1951 లో తెలంగాణలోని పోచంపల్లిలో భూదాన ఉద్యమం ప్రారంభించబడి దేశవ్యాప్తంగా విస్తరించబడి, 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా సంవత్సరంపాటు వజ్రోత్సవాలను నిర్వహిస్తున్నామని అఖిల భారత సర్వోదయ మండలి జాతీయ అధ్యక్షులు వెదిరె అరవింద్ రెడ్డి వెల్లడించారు. దీనిలో భాగంగా శుక్రవారం మహారాష్ట్ర లోని కొల్హాపూర్ పట్టణంలో భూదాన ఉద్యమం వజ్రోత్సవాలను ప్రారంభిస్తున్నామని, అనంతరం 2025 జులై 17 న హైదరాబాద్ లో లక్షమందితో ఈ వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని అయన ప్రకటించారు. ఈ మేరకు బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శుక్రవారం అఖిల భారత సర్వోదయ మండలి నిర్వహించిన సమావేశంలో భూదాన భూదాత వెదిరె రామచంద్రారెడ్డి కొడుకు వెదిరె ప్రోమోతిష్ చంద్ర రెడ్డి, అఖిల భారత సర్వసేవ సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తోలుపునురి కృష్ణ గౌడ్ లతోకలసి వెదిరె అరవింద్ రెడ్డి మాట్లాడారు. ఆచార్య వినోబా భవే పోచంపల్లి లో భూదాన ఉద్యమాన్ని ప్రారంభించిన అనంతరం మొదటి ప్రయత్నంగా మామ తాత సామాజిక కార్యకర్త, భూస్వామి వెదిరె రామచంద్రారెడ్డిని కలిసి భూమిని దానం చేయమని అభ్యర్థించగా, వెంటనే స్పందించి మొదటగా 100 ఎకరాలు ఆతరువాత 800 ఎకరాలు, చివరకు 100 ఎకరాలు, మొత్తం 1000 ఎకరాలు దానం చేసారని గుర్తు చేసారు. కొందరు భూ అక్రమార్కులు వెదిరె రామచంద్ర రెడ్డి కుటంబసభ్యుల పేర్లు చెప్పి భూదాన భూములు అమ్ముకుంటున్నారని తమ దృష్టికి వచ్చిందని, వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు. తెలంగాణ లోని అన్ని జిల్లాలలో దాదాపు రెండు లక్షలపైచిలుకు ఆచార్య వినోబా భవే దాతలనుండి భూదాన భూములను సేకరించారని,అప్పటి ప్రభుత్వాలు భూదాన యజ్ఞ బోర్డు ను ఏర్పాటు చేసి కొంతమేరకు భూదాన భూములను పంపిణి చేసారని అన్నారుఅన్నారు., గత ప్రభుత్వాల ఉదాసీనతతో సింహభాగం భూములన్నీ అన్యాక్రాంతం మైయ్యాయని, ఇప్పటికి కొంతమేరకు మిగిలి ఉన్న భూదాన భూములను కాంగ్రెస్ ప్రభుత్వం రక్షించి, తక్షమనే తెలంగాణ భూదాన యజ్ఞ బోర్డు ను ఏర్పాటు చేసి భూమిలేని నిరుపేదలకు పంచాలని వెదిరె అరవింద్ రెడ్డి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కు విజ్ఞప్తి చేసారు. వెదిరె ప్రోమోతిష్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం భూదాన భూముల లెక్కతేల్చి, అక్రమార్కులనుండి వాటిని స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంచాలని అన్నారు. తోలుపునురి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. వేల ఎకరాల భూదాన భూములు కబ్జాకు గురవుతుంటే తెలంగాణ భూదాన్ అండ్ గ్రామ్‌దాన్ యాక్ట్ - 1965 సెక్షన్ 24 (ఏ) కింద కాంపిటెంట్ అథారిటీ అయిన రెవెన్యూశాఖ ఏం చేస్తుందని అయన ప్రశ్నించారు. కోట్ల రూపాయల విలువ చేసే భూదాన భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ భూదాన యజ్ఞ బోర్డు ను ఏర్పాటు చేసి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఉన్న నిరుపేదలకు పంపిణి చేయాలనీ తోలుపునురి కృష్ణ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి శ్రీనివాసరావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు నగరానికి అవార్డులు తీసుకురావడంలో వారి పాత్ర కీలకమని సత్ సేవా సంస్కృతి ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీనివాసరావు పేర్కొన్నారు. సత్ సేవా సంస్కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేకానంద డివిజన్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఆయన వాటర్ బాటిల్స్ ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజం నిద్రలేవకముందే నగరంలో ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్య పారిశుధ్య పరిరక్షణలో నిత్యం సేవలు అందిస్తున్నారని వారు అభినందనీయులన్నారు. పారిశుధ్య కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ పరిశుభ్రతలో కార్మికుల పనితీరు గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్ సేవా సంస్కృతి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్యదర్శి రామ్మోహన్ రావు, సలహాదారులు మహేష్ గౌడ్, సభ్యులు సాయి, సుహాస్, నరేష్, జర్నలిస్టులు నాగరాజు యాదవ్, ఎల్లకొండ జయకుమార్ గుప్తా, హరి, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత చీరలంటే తనకెంతో ఇష్టమన్న నటి సంయుక్తామీనన్

**-ఎఎస్‌రావు నగర్‌లో నీలాంబరి సిల్క్స్‌ను ప్రారంభించిన నటి సంయుక్తామీనన్ -నగరంలో తొలి నీలాంబరి సిల్క్స్ ప్రారంభోత్సవంలో సందడి..**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : అందాల నటి సంయుక్త మీనన్ నగరంలో సందడి చేశారు. ఎఎస్‌రావు నగర్‌లోని సాకేత్ మెయిన్ రోడ్, భవానినగర్ లో ఏర్పాటు చేసిన నీలాంబరి సిల్క్స్ తొలి షోరూమ్‌ను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతితో నేసిన పట్టు చీరల కాలాను గుణంగా ఆకర్షణను కలిగి ఉంటాయని అన్నారు. 'పట్టు చీరలు ప్రతి స్త్రీ వార్డ్‌రోబ్‌లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటాయి, వేడుకల కోసం, వ్యక్తిగతంగా సాంప్రదాయ చీరలను ధరించడం ఇష్టపడతానన్నారు. అంతేకాదు ప్రత్యేక సందర్భాలలో పట్టు ఎల్లప్పుడూ నా మొదటి ఎంపిక అవే' అంటూ తన వస్త్రధారణ అభిరుచులను వెల్లడించారు. ఈ సందర్భంగా నీలాంబరి సిల్క్స్ వ్యవస్థాపకుడు బొజ్జా పురుషోత్తం మాట్లాడుతూ 'స్వచ్ఛమైన చేనేత పట్టు పరిశ్రమలో 25 సంవత్సరాల అనుభవం మాది. ఆ అనుభవంతోనే ఎల్లప్పుడూ నాణ్యత, ప్రామాణికత వైవిధ్యంపైనే దృష్టి కేంద్రీకరించాం. మనదేశ చారిత్రక, సాంస్కృతిక, సంప్రదాయాలను పరిరక్షించడంలో తమ బ్రాండ్ నిబద్ధతను కలిగి ఉందని. కంచి, బనారస్, పైథాని, గద్వాల్, మంగళగిరి, వెంకటగిరి నారాయ ణపేట పట్టు చీరల అద్భుతమైన శ్రేణిని అందు బాటులో ఉంటాయన్నారు నటి తో పాటు స్థానిక శాసనసభ్యులు బం డారి లక్ష్మా రెడ్డి కూ్డా ఓ విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అం దాల తార సంయుక్త మీనన్ కళ్ల ముం దు కనపడడంతో అభిమానుల ఆనం దం అవధులు దాటింది. హర్షధ్వా నాల తో, కేరింతలతో ఆమెకు స్వాగతం పలికారు.



## ఏప్రిల్ 29 తలపెట్టిన ఛలో బస్సు భవన్ మే 3కు మార్పు

**ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కమిటీ కార్మిక సమస్యల పరిష్కారాని ఏప్రిల్ 29 నాడు ఛలో బస్సు భవన్ కార్యక్రమానికి పిలుపునిచ్చిన విషయం విధితమే. ఈ సమయంలో ఆర్టీసీ యాజమాన్యం కరీంనగర్ జోన్ లో జూనియర్ అసిస్టెంట్స్ పరీక్షలు అదే రోజు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. కాబట్టి ఛలో బస్సు భవన్ కార్యక్రమాన్ని మే 03 నా నిర్వహించేందుకు కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి మార్పును ప్రతి ఒక్క ఆర్టీసీ కార్మికులు గమనించి మే 3న తలపెట్టిన చలో బస్సు భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నాసిరకం సివరేజీ నాలా నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ మీద కఠిన చర్యలు తీసుకోవాలి : సి.ఆర్. స్వరూపారాణి



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః జలమండలినుంచి సివరేజీ నాలా నిర్మాణ పనుల టెండర్‌ను దక్కించుకుని, నాసిరకంగా నిర్మాణ పనులు చేపట్టిన సంబంధిత కాంట్రాక్టర్‌మీద కఠిన చర్యలు తీసుకోవడమేగాక, సంబంధ్రిత కాం ట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో ఉంచాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జల మండలి ఉన్నతాధికారులమీదకూడ న్యాయ విచారణ జరపాలని ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం విజయనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి.ఆర్. స్వరూపారాణి మాట్లాడుతూ బేగంపేట్‌లోని ప్రకాష్‌నగర్‌నుంచి కూకట్‌పల్లివరకు నిర్మించే మురికినీటి నాలా నిర్మాణ పనులను సంబంధిత కాంట్రాక్టర్ తూతూమంత్రంగా కేవలం 30శాతం మేరకు నిర్మించి,100శాతం మేరకు నిర్మాణ పనులు చేపట్టినట్లు, ఏకంగా బిల్లులనుకూడ తయారుచేసి,జలమండలి ఉన్నతాధికారులకు సమర్పించి, అందుకు జలమండలి ఉన్నతాధికారులుసైతం టెండర్ బిల్లును చెల్లించేందుకు సిద్దం కావడంలో పెద్ద మొత్తంలో కుంభకోణం దాగి ఉందని, ఈ కుంభకోణాన్ని వెలికితీయవల్సిన బాధ్యత జలమండలి విజిలెన్స్ అధికారులమీద ఉందని ఆమె చెప్పారు. సుమారు రెండున్నర కోట్లమేరకు సివరేజీ నాలా నిర్మాణంలో కుంభకోణం జరిగిందని, ఈ కుంభకోణాన్ని ఛేధించవల్సిన పూర్తి బాధ్యత జలమండలి మేనేజింగ్ డైరెక్టర్‌మీదే ఉందని,తూతూ మంత్రంగా చేపట్టిన నాలా నిర్మాణ పనుల బిల్లును సంబంధిత కాంట్రాక్టర్‌కు చెల్లించకుండా ఆర్థిక శాఖకూడ చెల్లింపును నిలిపివేయాలని ఆమె కోరారు. మురికినీటి నాలా,చెక్ డ్యామ్,కాఫర్ డ్యామ్ నిర్మాణంవల్ల స్థానిక ప్రజల అవసరాలు తీరిపోతాయని ఎంతో సంతోషపడ్డ ప్రజలకు చివరికి నిరాశే మిగిలిపోయిందని,ఈ నాలా నిర్మాణంలో పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం అయినా,జల మండలి ఉన్నతాధికారులు,విజిలెన్స్ అధికారులు,క్వాలిటీసెల్ అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడం ఎంతో సిగ్గుచేటు విషయమని ఆమె ఏద్దేవా చేశారు. జలమండలి బయటపడింది ఈ ఒక్క సంఘటన అయినా,గతంలో ఏంతమేరకు స్కామ్‌లు చోటుచేసుకున్నాయో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చని,జల మండలి నిధులను కొల్లగొట్టేందుకు సంబంధిత అధికారులు,కాంట్రాక్టర్లతోపాటు క్వాలిటీ సెల్,విజిలెన్స్ అధికారులుకూడ చూసిచూడనట్లుగా వ్యవహరించడంవల్లనే, ఈ స్కామ్‌కు తగిన అవకాశం కలిగిందని ఆమె ఆరోపించారు. ఈ కుంభకోణం వెనుక ఏవరెవరి హస్తం ఉందో,వారి పాత్రను బట్టబయలు చేయవల్సిన బాధ్యత జలమండలి ఉన్నతాధికారులదేనని ఆమె ఆరోపించారు. జలమండలిలోనే కిందిస్థాయ అధికారి విధులు నిర్వహిస్తూనే,తన బంధువుల పేరిటనే సివరేజీ నాలా నిర్మాణ పనుల టెండర్‌ను దక్కించుకున్నాడంటే,అతనికి జలమండలి బోర్డులో ఏంతమేరకు అధికారుల అండదండలు ఉన్నాయో అర్థం అవుతుందని,సంబంధిత కాంట్రాక్టర్‌కు సహకరించిన అధికారులమీదకూడ కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**★ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ నిలిపివేత**



యాప్రాల్ (జవహర్ నగర్), మేజర్‌న్యూస్ః 11 కేవి ఫీడర్ మరమ్మత్తుల కారణంగా శనివారం యాప్రాల్, కందిగూడ ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు యాప్రాల్ ఉపకేంద్రం ఏఈ ఆర్ లక్ష్మిబాయి తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి స్వర్ణాంధ్ర హౌసింగ్ ఫేస్ 1, ప్రకృతిక్ విహర్, జికే జెనిత్ అపార్ట్‌మెంట్, మేఘాద్రి హైట్స్, కిందిబస్తి, రిజిస్ట్రేషన్ కాలని, బైసన్ ఎంక్లేవ్, ధార ఎంక్లేవ్, జీకే విల్లాస్, 9.30 నుంచి 10 గంటల వరకు రాఘవ కళ్యాణ్ ఎస్టేట్స్, రాజ రాజేశ్వరి గార్డెన్స్, ఆకాష్ ఎంక్లేవ్, చిన్న కందిగూడ, కళ్యాణ్‌పూరి, 10 గంటల నుంచి 10. 30 గంటల వరకు అనిత ఎంక్లేవ్, జేజే నగర్, ఎస్వీ నగర్, గోదావరి గార్డెన్స్, గోవర్ధనపురి గార్డెన్స్, సాయికృప కాలనీ, సైల్వాన్ గ్రీన్స్, హెచ్‌పి పెట్రోల్ పంప్, రాయల్ గార్డెన్స్, సూర్య నగర్, మని ఎంక్లెవ్, ప్రతిమ ఎంక్లేవ్, భాను ఎస్టేట్స్, పటేల్ గోల్ఫ్ లింక్స్, ఈలైట్ కాలనీ, సూర్య అవెన్యూ, 11 గంటల నుంచి 11.30 గంటల వరకు శైలీ గార్డెన్స్, సిబిఆర్ క్రిష్ణవేణి ఎస్టేట్స్, మారు ఎంక్లేవ్స్ జుపల్లి హిల్స్ సాయి క్రి ష్ణ ఎంక్లేవ్ ఫేస్ 1,2, 3 తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునట్లు ఏఈ పేర్కొన్నారు. వినియోగదారులు గ మనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.



ఎర్రగడ్డ.. డివిజన్ గొల్ల కురుమ యాదవ్ సంఘం కమిటీ సభ్యులు వేల్పుల యాదగిరి యాదవ్ జన్మదినం సంబురాల్లో భాగంగా కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్‌ను తన నివాసంలో యాదగిరి యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ మేరకు నవీన్ యాదవ్ ఆయనను శాలువాతో సత్కరించి స్వీట్ తినిపిస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన ఎస్సీ సెల్ అధ్యక్ష్యులు చంద్ర శేఖర్, కే.లాలు ప్రసాద్ యాదవ్, ఆకాష్ , సయ్యద్ మదర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంజన్ కుమార్ యాదవ్ దిష్టిబొమ్మ దహనం - బిజే వైఎం నేతల నిరసన




సోమాజిగూడ/మేజర్ న్యూస్:కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘటన ను ను నిరసిస్తూ , కాంగ్రెస్ నేత అంజన్ కుమార్ యాదవ్ పై భాజపా యువ మోర్చా హైదారాబాద్ సెంట్రల్ జిల్లా ఆధ్వర్యంలో తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఖైరతాబాద్ చౌరస్తాలో అంజన్ కుమార్ యాదవ్ దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బి. జే . వై .ఎం నాయకులు అరుణ్ కుమార్, అవినాష్, ఫణి కుమార్, చక్రి, దండుగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో అంజన్ కుమార్ యాదవ్ పై ఫిర్యాదు చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ ఆయనను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.“కిషన్ రెడ్డి ప్రజల అభిమానం పొందిన నేత అని ఆయనపై చేసిన అసభ్య వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామని అన్నారు. ఇటువంటి మాటలు మాట్లాడిన వ్యక్తి కి తగిన శిక్ష పడాలని పోలీసుల పిర్యాదు లో డిమాండ్ చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో భారీగా బి. జే . వై .ఎం నేతలు భారీగా హాజరై, అంజన్ కుమార్ యాదవ్ కి వ్యతిరేకంగా నినాదాలు చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు.

## తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ చైర్‌పర్సన్‌గా డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ నూతన చైర్‌పర్సన్‌గా డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ గురువారం ఉదయం కమీషన్ కార్యాలయంలోగల తన ఛాంబర్‌లో కమీషన్ నూతన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా జ్యూడిషియల్ సభ్యులుగా శివాది ప్రవీణ,నాన్ జ్యూడిషియల్ సభ్యులుగా డా. బి. కిశోర్‌లు నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమీషన్ నూతన చైర్‌పర్సన్ షమీమ్ అఖ్తర్ ఆధ్వర్యంలో నూతన కోర్ట్‌ను నిర్వహించి,మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి 300 మేరకు పాత కేసులను ప్రత్యేకంగా పరిశీలించారు. పెండింగ్‌లోనున్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడమే కాకుండా మానవ హక్కులను కాపాడేదిశగా చర్యలను తీసుకోవడం జరిగిందని కమీషన్ చైర్‌పర్సన్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమీషన్ చైర్‌పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ మీడియాతో మాట్లాడుతూ కమీషన్ సభ్యులతోకల్సి నేడు పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగిందని,తాము వెంటనే కేసులపై తగిన విచారణను ప్రారంభించామన్నారు. మానవ హక్కుల పరిరక్షణ చట్టం,1993లో పేర్కొనబడిన లక్ష్యాలను సాధించడానికి కమీషన్ పటిష్టంగా కృషి చేస్తుందన్నారు.

## ‘మెగాసిటీ’ డా.బీఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డ్సు ప్రదానం...




రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : మెగాసిటీ నవ కళావేదిక, మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని డా.బీఆర్ అంబేద్కర్ ఎక్సెలెన్సీ అవార్డ్సు2025-ప్రదానం చేసారు. ఈ వేడుక రవీంద్రభారతిలో జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మెన్ డా.జీ.చిన్నారెడ్డి, ప్రభుత్వ విప్ డా.జే.రామచంద్రునాయక్, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ అతిథులుగా హాజరయ్యారు. డా.సీహెచ్.రఘురామారావు, డా.టి.ఆనందమూర్తి,రాపోలు భాస్కర్‌నేత, కంజర్ల ఈశ్వర్ చారి పాల్గొన్నారు. అంకెనపల్లి మల్లికార్జునరావు(వ్యవస్థాపక అధ్యక్షులు), ఆర్గనైజింగ్ సెక్రటరీలు రాఘవ, సాయినాథ్, ఆర్.సాయికుమార్‌లు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. కళ్యాణ్ కోటంరాజు,ప్రవీణ,నర్మదలచే సంగీత విభావరి నిర్వహించారు. వ్యాఖ్యాన శిరోమణి రమణాచారి యాంకరింగ్ నిర్వహించారు. 33మంది ప్రతిభావంతులకు అవార్డులను ప్రదానం చేసారు. డా.జీ.రవిబాబు, ఏ.వేణు, బి.నర్సింహ్మా,జగన్‌ఏ, ఎం.రమాదేవి, ఎల్.సత్యనారాయణ, డా.రీనా మాథ్యూ,గుర్రం లావణ సీహెచ్.రమ్యక్రిష్ణ, డా.గంగుల లావణ్య కౌశిల్,ప్రొ.ఉమా ఎన్.దుల్వేర్, డా.ఎం.నీలిమ -తదితరులు అవార్డులు అందుకున్నవారిలో ఉన్నారు.

# కళావైభవం...!




రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : జై జవాన్ జై కిసాన్ జైకళాకర్(వ్యవస్థాపక అధ్యక్షులు కే.వెంకట రమణారావు) -సంస్థ వరల్డ్ హెల్త్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు.టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సు ప్రదానం చేసారు.డా.సముద్రాల వేణుగోపాలాచారి,చకిలం సుధాకర్,తుమ్మలపల్లి రామసత్యనారాయణ ,పి.కళ్యాణి,వి.సంజయ్‌కుమార్,డా.వేదాంతం డి.చక్రవర్తి, ఏ.మమత-అతిథులుగా హాజరయ్యారు. అనిత కిరణ్, వి.శ్రీనివాస్,శ్వేత గోవిందరాజులు, ఎం.సాయిలక్ష్మి, కొండపల్లి నవ్యలు పాల్గొన్నారు. నృత్యగురువులు-అనుష, వి.దశరథ్, డింపుల్,ఎన్.ఛాయాచంద్రిక,వై.మీనాక్షి, ,కావూరి నాగజ్యోతి పాల్గొన్నారు.బాలల నృత్యాలు అలరించాయి

# బీసీల మహాధర్నా!



రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద గల ధర్నాచౌక్‌లో బీసీల మహాధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని,9వ షెడ్యూల్‌లో చేర్చాలనే డిమాండ్‌తో ఈ ధర్నా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన విద్య,ఉద్యోగ,స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని మేకపోతుల కోరారు.దేశవ్యాప్త జనాభాలెక్కల్లో సమగ్ర కులగణన నిర్వహించాలని కోరారు. బీసీలకు ప్రత్యేక కేంద్ర మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ధర్నాలో బీసీ నేత హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు ఆర్.క్రిష్ణయ్య, బీఆర్ఎస్‌నేత , మధుసూదనాచారిలు ఈ ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. పలు కులసంఘాల నేతలు,బీసీ మేధావి ఆళ్ళరామకృష్ణ ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ లివర్ దినోత్సవం



**-తెలుసుకోవాల్సిన లివర్ వ్యాధులపై 9 విషయాలు, -డా. రావుల ఫణి కృష్ణ, సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు, జిఐ ,హెచ్పిబి ఆంకాలజిస్టు, బేరియాట్రిక్, మెటబాలిక్, -రోబోటిక్ సర్జన్, లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ కిమ్స్ హాస్పిటల్స్ కొండాపూర్**

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: జీవనశైలి మార్పులే లివర్ వ్యాధులకు ప్రధాన కారణం, ప్రపంచవ్యాప్తంగా లివర్ వ్యాధులకు ప్రధానంగా కారణమని నివేదికలు చెబుతున్నాయి. నాన్-అల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ మద్యపానం. అధికంగా ప్రాసెస్డ్ ఫుడ్,పంచదార, కొవ్వు పదార్థాలు తీసుకోవడం, కదలికలేని జీవనశైలి కారణంగా బరువు పెరుగుతున్నారు. దీని ఫలితంగా ఫ్యాటీ లివర్, టైప్ 2 డయాబెటిస్, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి వ్యాధులు వస్తాయి. మద్యం పానాన్ని మానుకోవడం, సురక్షిత లైంగిక సంబంధాలు, డ్రగ్స్ మానివేయడం వంటి జీవనశైలిలో మార్పులు వల్ల లివర్‌ను రక్షించుకోవచ్చు.

• మద్యం లివర్‌కు హానికరం: ఎక్కువగా మద్యం తీసుకోవడం వలన లివర్, ప్యాంక్రియాస్, మెదడు పై తీవ్ర ప్రభావం చూపుతుంది. అయితే పూర్తిగా మద్యం మానేయడం ఉత్తమం.తక్కువగా తీసుకుంటే లివర్ దానిని మెటబలైజ్ చేయగలదు. కానీ ఇది ఆరోగ్యకరమైన లివర్ ఉన్నవారికి మాత్రమే వర్తిస్తుంది. ఫ్యాటీ లివర్, హెపటైటిస్ బి, సి ఉన్నవారికి మాత్రం మద్యం పూర్తిగా మానివేయాలి.

• లివర్ వ్యాధి సైలెంట్ కిల్లర్: లివర్ వ్యాధుల ప్రారంభ దశలో లక్షణాలు కనిపించవు. మొదటగా ఇన్ఫ్లమేషన్ (హెపటైటిస్) వస్తుంది, దీని నుంచి సిరోసిస్ (లివర్ గట్టిపడడం) దశకు చేరుకోవడానికి 5-15 సంవత్సరాలు పడుతుంది. లక్షణాలు కనిపించే సమయానికి వ్యాధి ముందంజ లోకి వెళ్లిపోయినట్టే. కాబట్టి రిస్క్ ఉన్నవారు ముందుగానే పరీక్షలు చేయించుకోవడం, జీవనశైలిలో మార్పులు చేయడం చాలా అవసరం.

• ఫ్యాటీ లివర్‌కు మందులతో పరిష్కారం లేదు :
ఫ్యాటీ లివర్‌కు మందులు తక్కువ ఉపయోగపడతాయి. జీవనశైలి మార్పుల ద్వారా బరువు తగ్గడం మాత్రమే ఫ్యాటీ లివర్‌ను రివర్స్ చేయగలదు. బరువు తగ్గడం ద్వారా మాత్రమే ఫైబ్రోసిస్, సిరోసిస్ నుండి తప్పించుకోవచ్చు. అవసరమైతే బేరియాట్రిక్ సర్జరీ కూడా అవసరం కావొచ్చు. మద్యం వల్ల వచ్చిన లివర్ డామేజ్‌కు మద్యం మానేయడమే ముఖ్య పరిష్కారం.

• పసకలు (జాండిస్) ఒక లక్షణం మాత్రమే %-% జాగ్రత్తగా ఉండాలి, మన దేశంలో జాండిస్ వచ్చినప్పుడు మూఢ నమ్మకాలు ఎక్కువగా ఉంటాయి. చాలా వైరల్ హెపటైటిస్‌లు సహజంగా తగ్గిపోతాయి. కానీ నాటు వైద్యం వల్ల అనేకమంది డ్రగ్-ఇండ్యూస్డ్ లివర్ ఇంజురీకి గురవుతున్నారు. జాండిస్ అనేది ఒక లక్షణం మాత్రమే, వ్యాధి కాదు. ఇది రాళ్లు, క్యాన్సర్, ఇన్‌ఫెక్షన్లు, రక్త సంబంధిత వ్యాధులు వంటివి కారణంగా వస్తుంది, దీనికి నిపుణుల పరిశీలన అవసరం.

• లివర్ క్యాన్సర్‌ను మొదటి దశలో గుర్తించాలంటే స్క్రీనింగ్ తప్పనిసరి: లివర్ క్యాన్సర్ మొదటి దశలో ఏ లక్షణాలు కనిపించవు. జాండిస్, నొప్పి చాలా ముందుగా ఉంటుంది.మద్యం సేవించేవారు, హెపటైటిస్ బి,సి ఉన్నవారు, మెటబాలిక్ వ్యాధులున్నవారు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాలి.

• లివర్ క్యాన్సర్‌కు ప్రత్యేక చికిత్స అవసరం:లివర్ క్యాన్సర్‌కు రేడియోథెరపీ, సాధారణ కెమోథెరపీ పని చేయవు. ప్రత్యేక టార్గెట్ థెరపీ, ఇమ్యునోథెరపీ, స్థానికంగా చేసే ట్రీట్‌మెంట్లు అవసరం. లివర్ ట్రాన్స్‌ప్లాంట్ కూడా కొంతమందికి అవసరం కావొచ్చు. ఈ చికిత్సలు చేయాలంటే మల్టీ-డిసిప్లినరీ టీమ్ ఉండే స్పెషలైజ్డ్ సెంటర్స్ అవసరం• ప్రతి సిరోసిస్ రోగికీ ట్రాన్స్‌ప్లాంట్ అవసరం లేదు: లివర్ ఆకారాన్ని కాకుండా, దాని పనితీరును బట్టి ట్రాన్స్‌ప్లాంట్ అవసరమా లేదో నిర్ణయిస్తారు. స్కోర్ 16 కంటే ఎక్కువగా ఉన్నప్పుడు లేదా చైల్డ్ బి, సి స్టేజ్ వచ్చినప్పుడు మాత్రమే ట్రాన్స్‌ప్లాంట్ గురించి మాట్లాడాలి. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో (అసైటీస్, ఎన్సెఫలోపతి, క్యాన్సర్) ముందుగానే ట్రాన్స్‌ప్లాంట్ అవసరం పడవచ్చు• ఎండ్ స్టేజ్ లివర్ డిసీజ్‌కు ట్రాన్స్‌ప్లాంట్ పరిష్కారం: లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రయోగాత్మక విధానం కాదు.ఇది గత 40 ఏళ్లుగా విజయవంతంగా చేస్తున్న చికిత్స. భారతదేశంలో ఏటా 5000 కంటే ఎక్కువ ట్రాన్స్‌ప్లాంట్లు జరుగుతున్నాయి, 90-95% విజయం సాధిస్తోంది. పేషెంట్ ఆరోగ్య స్థితి మరియు వ్యాధి తీవ్రతపై ఆధారపడి ఫలితాలు మారుతాయి. కాబట్టి ఆలస్యం చేయకుండా నిపుణుల వద్దకు వెళ్ళడం అత్యంత అవసరం.

## ఆరోగ్య సంజీవని.. ముఖ్యమంత్రి సహాయనిధి..

**-లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీలు చెక్కులు పంపిణీ**



కొంపల్లి, మేజర్‌న్యూస్ః కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంకు చెందిన ఆకుల ధనుష్ గౌడ్ (20) తండ్రి ఏ.జుగల్ కిషన్, జగద్గిరిగుట్టకు చెందిన ఫర్హానా బేగం (55) భర్త మహమ్మద్ ఫైజుద్దీన్‌ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఒక్కొక్కరికి రూ. 1.50 లక్షల చొప్పున మొత్తం మూడు లక్షల విలువ గల ఎల్ఓసీ చెక్కులను మంజూరు చేయించారు. ఈ క్రమంలో శుక్రవారం చింతల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గాజులరామారం, జగద్గిరిగుట్ట డివిజన్లకు చెందిన ప్రజాప్రతినిధులు, డివిజన్ల అధ్యక్షులు, నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలో ఏ ఒక్క నిరుపేద అనారోగ్యంతో బాధపడుతున్నా నేనున్నానంటూ వారికి మానసిక ధైర్యాన్ని ఇచ్చి సహాయం చేసే నాయకులు మన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, విజయ్ రాంరెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అజం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భ్రమరాంబికా నగర్ లో నూతనంగా చేపట్టిన బాక్స్ డ్రైన్ పనులను శుక్రవారం కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలం కన్నా ముందే బాక్స్ డ్రైన్ పూర్తి చేయాలని, తద్వారా మల్కాజిగిరిలో 80% వరద ముంపును నివారించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో రంగరాజన్, నర్సింహా, కృష్ణగౌడ్, లీలావతి, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే కేపీవీ



కొంపల్లి, మేజర్‌న్యూస్ః దళితుల అభ్యున్నతి కోసం చేస్తున్న కృషికి గాను తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ప్రధానం చేసే "దళితరత్న" అవార్డులకు ఎంపికైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు సామాజిక కార్యకర్తలకు గురువారం సాయంత్రం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ ప్రధానోత్సవ కార్యక్రమంలో సబ్ డివిజన్ అట్రాసిటీ (పీఓఏ) మానిటరింగ్ కమిటీ మెంబర్ మేకల నాగేష్, దళితరత్న అవార్డుల గ్రహీతలు డప్పు రామస్వామి, జోగు వెంకట్, బండ మహేందర్, అమృతయ్య, యు.అబ్రహం, కె.నాగులు, ఉప్పలయ్య, యేసు తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ షారూన్ చర్చ్‌లో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న కార్పొరేటర్ విజయ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్:గుడ్ ఫ్రైడే సందర్భంగా ఖైరతాబాద్‌లోని షారూన్ చర్చ్‌లో ఈరోజు ప్రత్యేక ప్రార్థనలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ , కార్పొరేటర్ పి. విజయ రెడ్డి పాల్గొన్నారు.ఆమెతో పాటు స్థానిక నాయకులు జి. నరసింహ (ఎస్.సి. సెల్ ప్రెసిడెంట్, బంజారాహిల్స్ డివిజన్), జి. యాదగిరి ముదిరాజ్, మహిళా నాయకురాలు మాధురి, అనురాధ తదితరులు పాల్గొని ప్రార్థనలలో భాగస్వాములయ్యారు. గుడ్ ఫ్రైడే మహత్యాన్ని వివరించిన విజయ రెడ్డి సమాజంలో శాంతి, ఐక్యత, ప్రేమ పరస్పర గౌరవం వంటి విలువల ప్రచారానికి పిలుపునిచ్చారు.చర్చ్ నిర్వాహకులు ఈ ప్రత్యేక ప్రార్థనలను అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజలు భారీగా హాజరై వేడుకలను ఆధ్యాత్మికంగా చేసుకున్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న హింసను నిరసిస్తూ రేపు రాష్ట్రవ్యాప్త ఆందోళన : వి. హెచ్. పి.

సోమాజిగూడ/మేజర్ న్యూస్:పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హిందువులపై జరుగుతున్న మారణకాండను విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా నిరసిస్తోంది. బెంగాల్ రాష్ట్రంలో హిందువులకు రక్షణ కల్పించాలని, ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుంది. %ఔాఘీ% బిల్లు పేరుతో హిందువులను అత్యంత దారుణంగా హింసకు గురి చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపు (శనివారం, 19వ తేదీన) నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షులు భోజన పల్లి నరసింహమూర్తి, జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి , జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ల ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రాలను చేరాలని విన్నవించనున్నట్లు తెలిపారు. హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో హాజరై నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. వకఫ్ చట్టం పేరుతో హిందువులను టార్గెట్ చేసుకొని.. బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర అలజడి సృష్టిస్తున్న ఉగ్రముఖలను కఠినంగా అణచివేయాలని డిమాండ్ చేశారు. వెంటనే పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని, హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు .

## వేసవి కాలం ముగిసే వరకూ మజ్జిగ పంపిణీ చేస్తాం

**- జీడి సంపత్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షుడు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వేసవి కాలంలో వడ దెబ్బ బారిన పడకుండా ప్రతి రోజు తాను మజ్జిగ పంపిణి చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి 140 డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ కుమార్ గౌడ్ తెలి పారు. శుక్రవారం ఆయన తన ఆర్ కే నగర్, బస్ స్టాప్ వద్ద బట్టర్ మిల్క్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ గౌడ్ మాట్లా డుతూ..మానవ సేవే మాధవ సేవ అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు చోట్ల విరివిగా చలివేంద్రాలను ఏర్పాటు చేసి మల్కా జిగిరి ప్రజలకు తమ వంతు సేవలు అందిస్తున్నా మని ఆయన తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద ఈ వేసవి కాలం పూర్యయ్యే వరకూ మల్కా జిగిరి డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారి కూడళ్ళలో ప్రతి రోజు తామందరం పాదచా రులు, వాహనదారులకు, బస్సు ప్రయాణీకు లకు బట్టర్ మిల్క్ పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. వేసవి కాలంలో తమ పనులు నిమిత్తం తప్పని సరిగా ఎండలో తిరిగే ప్రయాణికులకు చల్లని మంచి నీరు, మజ్జిగ అందిస్తే వారి దాహార్తి తీరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు సంజయ్, దొంతి శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, ప్రభాకర్,అనిత, మురళి,అరుణ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ నూతన చైర్‌పర్సన్ షమీమ్ అఖ్తర్‌నుకల్సి శుభకాంక్షలు తెలిపిన రాష్ట్ర డి.జి.పి. డా. జితేందర్



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ నూతన చైర్‌పర్సన్‌గా షమీమ్ అఖ్తర్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డా. జితేందర్,అదనపు డి.జి.పి.( లా అండ్ ఆర్డర్ )మహేష్ భగవత్‌లు మర్యాద పూర్వకంగా జస్టిస్ చైర్‌పర్సన్ షమీమ్ అఖ్తర్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# పేదింటి ఆడబిడ్డలకు ఆసరాగా కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు

## పీఏసీ చైర్మన్ , ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వరంలా మారాయని పీఏసీ చైర్మన్ , ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హాఫీజ్పేట్,చందానగర్, భారతి నగర్ డివిజన్ లలోని పలువురికి కల్యాణ లక్ష్మి,/షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 193 మంది లబ్ధిదారులకు రూ. 1,93,22,388 /- ఒక కోటి తొంబై మూడు లక్షల ఇరవై రెండు వేళా మూడు వందల ఎనభై ఎనిమిది ఆర్థిక సహాయాన్ని చెక్కులను కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి ,ఉప్పలపాటి శ్రీకాంత్,నార్నె శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ా%పేదింటి ఆడపడుచుల పెండ్లిండ్లకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్నగా మారా డన్నారు. ఆడపిల్లల పెండ్లి కోసం తల్లిదండ్రులు అప్పులు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద అందచేస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్ , మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూల్ల్ యానివర్సరీలో పాల్గొన్న ఎమ్మెల్యే







హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని నాగోల్ జెడ్.పీ.హెచ్.ఎస్.పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మంచి అధ్యాపకులు ఉత్తమ బోధన అందిస్తున్నారన్నారు. చదువుల విషయంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు గట్టి పోటీ ఇస్తున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులు చాలా అద్భుతంగా నృత్యాలు చేయడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు. రాబోయే రోజుల్లో నా వంతు సహాయ, సహకారాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు చిరంజీవి, యువ నాయకులు(కాలేజ్ కమిటీ చైర్మన్)చంద్రశేఖర్ ఆజాద్, పాఠశాల హెడ్ మాస్టర్ లక్ష్మీదేవి, ఏం.ఆర్.ఓ.రామారావు, సభ్యులు కన్నగౌడ్, మేకల సత్యనారాయణ, జిలకపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆనంతుల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం రవికుమార్, విమల తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ రావునగర్‌లో ఆకాష్ ఇనిస్టిట్యూట్ 15వ బ్రాంచ్ ప్రారంభం



కాప్రా,మేజర్ న్యూస్ : కాప్రా సర్కిల్ పరిధిలోని ఏఎస్ రావు నగర్ అనుపురం కాలనీలో లో ఆకాష్ ఇనిస్టిట్యూట్ 15వ బ్రాంచ్ ను శుక్రవారం ఆకాష్ ఇనిస్టిట్యూట్ తెలంగాణ స్టేట్ హెడ్ అమిత్ కుమార్ ఉరిటి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాష్ ఇనిస్టిట్యూట్స్ దేశంలో 340 బ్రాంచులు ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం 14 బ్రాంచ్ లు ఉన్నాయని, విద్యార్థుల డిమాండ్ మేరకు ఏఎస్ రావు నగర్ లో 15వ బ్రాంచ్ ను ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేకుండా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే జేఈఈ, నీట్ కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ముఖ్యంగా ఎనిమిది తొమ్మిది పది తరగతులలో నీట్ జెఈఈ ఫౌండేషన్ కోర్సు కు ఏఎస్ రావునగర్ బ్రాంచ్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు నీట్, జెఈఈ కోర్సులలో రెండు సంవత్సరాల దీర్ఘకాలిక కోర్సును అందజేస్తున్నామ ని తెలిపారు. ఏఎస్ రావునగర్ బ్రాంచ్ ను ఏఎస్ రావు నగర్, ఈసీఐఎల్, దమ్మాయిగూడ, కుషాయిగూడ, నాగారం, ఘట్కేసర్, కీసర తదితర ప్రాంత విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ ఇనిస్టిట్యూట్స్ రీజినల్ సేల్స్ అండ్ గ్రోత్ హెడ్ భరత్ మండడి, దక్షిణ ప్రాంతీయ కార్యకలాపాలు నిశాంత్ శ్రీవాస్తవ, సెంటర్ హెడ్ దీపక్ కుమార్ తులా, ఎడి అకాడమిక్స్ కె.వి రామంజనేయులు, ఏరియా సేల్స్ హెడ్ కె.వి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.




# నకిలీ ఇంజన్ ఆయిల్‌ను అమ్ముతున్న నిందితుడిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుట్టుగా నకిలీ ఇంజన్ ఆయిల్‌ను ఓరిజినల్ ఆయిల్‌గా మార్చి,బ్రాండెడ్ కంపెనీ పేరుగల డబ్బాల్లో నకిలీ ఇంజిన్ ఆయిల్‌ను అమ్ముతున్న దుకాణంపై నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు మీర్‌చౌక్ పోలీసులతోకల్సి శుక్రవారం దాడులు నిర్వహించి, నిందితుడిని అదుపులోకి తీసుకుని,అతనివద్దనుంచి సుమారు మూడు లక్షల విలువగల నకిలీ ఇంజన్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ నగర అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....బేగంబజార్‌లోని ఫీల్‌ఖానాకు చెందిన షేక్ ఖయ్యూమ్ (32) కేవలం 7వ త రగతివరకే చదివి,అనంతరం టెంపో వాహనం మెకానిక్‌గా పనిచేసేవాడు.అంతేగాక ఆటోమొబైల్ షాప్‌లో లేబర్‌గాకూడ పనిచేసినట్లు ఆయన తెలిపారు. చివరికి ప్యాసింజర్ ఆటోను నడిపినప్పటికి ఆర్థిక సమస్యలు పట్టిపీడిస్తుండడంతో, డబ్బులను సంపాదించేందుకు ఓ పథకాన్ని రచించినట్లు ఆయన తెలిపారు. ఇతను గత ఐదు నెలలక్రితం నూర్‌ఖాన్‌బజార్‌వద్ద ఓ గోడౌన్‌ను అద్దెకు తీసుకుని,అన్ని రకాల నకిలీ ఇంజిన్ ఆయిల్‌కు సంబంధించిన రా మెటీరియల్‌ను అమ్మేందుకుగాను ఏకంగా నకిలీ డబ్బాలకు క్యాస్ట్రల్ యాక్టివ్ ఇంజన్ ఆయిల్ లేబుల్‌ను,బార్ కోడ్‌లను తక్కువ ధరకే దుకాణాలను సరఫరా చేసేవాడని ఆయన చెప్పారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు సౌత్ జోన్ టీమ్‌తోపాటు మీర్‌చౌక్ పోలీసులతోకల్సి నూర్‌ఖాన్ బజార్‌లోగల గోడౌన్‌లో దాడులు నిర్వహించి,నిందితుడిని అదుపులోకి తీసుకుని,అతనవద్దనుంచి గా 710 లీటర్ల నకిలీ ఇంజన్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకుని, నిందితుడిని విచారణ నిమిత్తం మీర్‌చౌక్ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రాఘవేంద్ర,ఎస్.ఐ.లు కె. నర్సింహులు,ఎం. మహేష్,జి. ఆంజనేయులు,ఎన్. నవీన్,తోపాటు మీర్‌చౌక్ పోలీసులు పాల్గొన్నారు.

# నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల మాధవరెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఇంద్రాజిత్ రెడ్డి, పద్మారెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, నాగిరెడ్డి, యువకిరణ్ రెడ్డి, శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, శ్రీహర్ష, సుధాకర్, మోహన్, శంకర్ యాదవ్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వి.ఆర్.ఓ.ల సమస్యలను-129 జి.ఓ. సవరణకోసం రాష్ట్ర మంత్రివర్గ సబ్ కమిటీద్వారా పరిష్కరించాలి-చైర్మన్ గోల్కొండ సతీష్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ఉద్యోగ జే.ఏ.సి. ఇచ్చిన వినతిపత్రం మేరకు అతి త్వరలో ఉద్యోగుల సమస్యల వెల్ఫేర్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క మల్లు గారి ఆధ్వర్యంలో జరుగబోయే క్యాబినేట్‌లో అత్యంత ఆపరిష్కృతమైన సమస్యగా మారిన వి.ఆర్.ఓ.ల సమస్యలను, జి.ఓ.129 సవరణకోసం మంత్రివర్గ సబ్ కమిటీద్వారా సమస్యలు పరిష్కరిస్తారని రాష్ట్ర వి.ఆర్.ఓ.ల జేఏసి పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి చొరవతో వి.ఆర్.ఓ.లు ఏదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వి.ఆర్.ఓ.ల జేఏసి చైర్మన్ గోల్కొండ సతీష్ కోరారు. గత ప్రభుత్వాలు వి.ఆర్.ఓ.ల వ్యవస్థను రద్దు చేసినప్పుడల్లా ఆ ప్రభుత్వాలు తిరిగి అధికారంలోకి రాకుండా పోయావని,రద్దయిన ప్రతిసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, గ్రామ రెవెన్యూ వ్వయస్తను గ్రామస్థాయిల పనిచేసే ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేవిధంగా నిర్ణయాత్మకంగా,సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకుని బలహీన వర్గాల వారికోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన చెప్పారు. గ్రామ రెవెన్యూ వ్యవస్థలో పనిచేసే ఉద్యోగులు ఎస్సీ,ఎస్టీ,బి.సి.,మైనార్టీ,ఓ.సిల్లో వెనుకబడిన తరగతులు అత్యంత సంఖ్యలో ఉండి,95శాతం ఓటు బ్యాంకు,ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తూ ప్రభుత్వం ఆదాయంను పాలుపంచుకునేది గ్రామ రెవెన్యూ వ్యవస్థయేనని ఆయన గుర్తు చేశారు. సి.ఎం. రేవంత్‌రెడ్డిగారి సారధ్యంలో భూభారతి చట్టాన్ని సంపూర్ణంగా అమలు దిశగారెవెన్యూ శాఖలో పనిచేసే ఉద్యోగులు బాధ్యతగా తీసుకుంటారని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి గారి ఆలోచనలను అమలు చేయడానికి అహరినశలు కృషిచేస్తూ రాత్రింబవళ్లు కష్టపడుతూ రాష్ట్ర అభివృద్ధియే ధ్యేయంగా నిర్ణయించుకున్న రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిగారు,రిటైర్ అయిన ఉద్యోగుల అనుభవాన్ని పరిగణలోకి తీసుకుని, వారికున్న అనుభవం,నైపుణ్యాన్ని ఉపయోగించుకుంటున్న మదిరిగానే, రాష్ట్ర ప్రభుత్వం రద్దయిన వి.ఆర్.ఓ.ల గత సర్వీసునుకూడ పరిగణలోకి తీసుకుని,అతి ముఖ్యంగా అనుభవాన్ని పరిగణలోకి తీసుకుని,జి.వో. నెం.121,వ్యవస్థ రద్దు చట్టం 10/2020ని రద్దు చేస్తూ రద్దయిన ప్రతి ఒక్క వి.ఆర్.ఓ.ను ఏలాంటి షరతులు లేకుండా గతంలో ఉన్నటువంటి హక్కులన్ని కల్పిస్తూ గ్రామస్థాయిలో వి.ఆర్.ఓ.లను నియమించాలని రాష్ట్ర వి.ఆర్.ఓ.ల జే.ఏ.సి. చైర్మన్ గోల్కొండ సతీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : .నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, సమస్యల పరిష్కారంతోపాటు వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు పని చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాషాయ జెండా ఎగరడం ఖాయం...

### శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాల సందర్భంగా, బీజేపీ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు శివ సింగ్ నాయకత్వంలో గోపనపల్లిలోని మంజీరా డైమండ్ హైట్స్ లో స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిసరాలను శుభ్రపరిచి, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన పలు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరేలా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటికి పరిష్కార మార్గాలు చూపడం, వారి అభివృద్ధికి తోడ్పడడం మా బాధ్యత” అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలల్లో ప్రజలకు చేసింది ఏమి లేక రాజ్యాంగం ముసుగులో రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. అసలు రాజ్యాంగంలో ఏమేమి ఉంటాయో తెలియని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నారు. ఇంతలా కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారే స్థాయికి చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిగొట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీకి వెన్నెముకైనా కార్యకర్తలు రాబోయే రోజుల్లో స్థానికంగా ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తల కోసం పార్టీ పనిచేస్తుందని అన్నారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరిగిన విధ్వంసాన్ని ప్రజలు చూశారని, భవిష్యత్తు అంతా మనదేనని అన్నారు ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు ,శివ సింగ్ సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్, రంజిత్ పూరి, హనుమంత్ నాయక్,కిషన్ గౌలి, ప్రభాకర్, తిరుపతి, రాజు, గోవింద, మహేష్ , సీనియర్ నాయకురాలు. వరలక్ష్మి ధీరజ్, మంజీర డైమండ్ హైట్స్ వాసులు అతుల్ పీఎల్ రావు, సుమంత్, అర్జున్, వరప్రసాద్, మదన్, క్రాంతి, రఘు, ఉదయలక్ష్మి, శశి, ప్రియ, తులసి, హేమ, శ్రీలక్ష్మి, రజినీ, బీజేపీ నాయకులు,స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులను బలపరిచేందుకు వ్యాపార అవకాశాలు

### -తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.శరత్



అమీర్ పేట,మేజర్ న్యూస్: రాష్ట్రంలోని గిరిజనులను సామాజికంగా, ఆర్థికంగా బలపరిచేందుకు వారికి వ్యాపార అవకాశాలను కల్పిస్తున్నామని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.శరత్ అన్నారు. తెలంగాణ గిరిజన సహకార సంస్థ లిమిటెడ్ (టీజీజీసీసీ) గిరి నేచర్ బ్రాండ్‌తో తేనె మిల్లెట్ కుకీస్, తేనె చిక్కీలను న్యూట్రిహబ్ - ఐపీఏఆర్ - ఐఐఎంఆర్ సీఈఓ బి.దయాకర్ రావుతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎ.శరత్ మాట్లాడుతూ ఈ చిరు వ్యాపారం ద్వారా చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణతో పాటు గిరిజనులకు జీవనోపాధి లభిస్తుందన్నారు. గిరిజన రైతులు, తయారీదారులకు మార్కెట్ అవకాశాలు కల్పించి, వారి ఉత్పత్తులు సమాజానికి ఉపయోగపడేలా మార్గం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి సీతక్క,టీజీజీసీసీ చైర్మన్ కొట్నాక్ తిరుపతి అందిస్తున్న మద్ధతుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కొట్నాక్ తిరుపతి మాట్లాడుతూ తెలంగాణలోని పిల్లలకు, యువతకు ప్రత్యేకించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యత గల చిరుతిళ్లు అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారన్నారు. వారు తీసుకునే ఆహారం, చేసే వ్యాయామంపై వారి ఆరోగ్యంతో ముడిపడి ఉంటుందన్నారు. సమతుల ఆహారంతో పాటు విటమిన్లు, ఖనిజాలు అందించే రుచికరమైన,పోషకమైన స్నాక్స్ వారికి అందుబాటులో ఉండడం వారి సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుందని తెలిపారు. న్యూట్రీహబ్ %-% ఐసీఏఆర్%-%ఐఐఎంఆర్ సీఈఓ,డైరెక్టర్ డాక్టర్ బి.దయాకర్ రావు ఆధ్వర్యంలో జరిగిన లోతైన పరిశోధన, నిపుణుల పరిశీలన ఫలితంగా ఈ ఉత్పత్తులు రూపుదిద్దుకున్నాయని వెల్లడించారు. మిల్లెట్లను అడవుల్లోనుంచి సేకరించిన స్వచ్ఛమైన తేనెతో కలిపి మిల్లెట్ న్యూట్రి చిక్కీ,హనీ మిల్లెట్ కుకీలు తయారు చేస్తున్నారని తెలియజేశారు.

# యూలెర్ తెలంగాణాలో నెట్‌వర్క్ విస్తరణ

### -హైదరాబాద్‌లో మొదటి డీలర్‌షిప్ ప్రారంభం, భారత్‌లో 36వది ప్రగతి కమర్షియల్స్‌తో భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో ఈవీ దత్తతను బలోపేతం చేస్తోంది.



హైదరాబాద్, మేజర్ న్యూస్: దేశంలో ప్రముఖ ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాల తయారీదారు అయిన %జుబశ్రీవతీ% మోటార్స్, తెలంగాణలో తమ తొలి డీలర్‌షిప్‌ను ప్రారంభించడం ద్వారా తమ ఉనికిని మరింతగా బలపర్చింది. ప్రగతి కమర్షియల్స్‌తో భాగస్వామ్యంలో ఉప్పల్‌లో ఈ కొత్త డీలర్ షిప్పు లాంఛనం ప్రారంభంపై సంస్థ సేల్స్ , మొబిలిటీ వైస్ ప్రెసిడెంట్ వాణి రిఖీ మెహ్రా మాట్లాడుతూ ఇది దక్షిణ భారతదేశంలోని వేగవంతమైన అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో యూలెర్ మోటార్స్ నిరంతర పెట్టుబడులకు సంకేతంగా ఉంది అని అన్నారు . హైదరాబాద్, తన విస్తరిస్తున్న లాజిస్టిక్స్ కారిడార్లు, పరిశ్రమల సముదాయాలు, స్థిరమైన లాస్ట్ మైల్ డెలివరీకు పెరుగుతున్న డిమాండ్ కారణంగా యూలెర్ మోటార్స్ ఒక కీలక వ్యూహాత్మక మార్కెట్‌గా ఉంది. ఈ కొత్త డీలర్‌షిప్ కుకట్‌పల్లి, బాలానగర్, సమీప రవాణా కేంద్రాలు వంటి అధిక డిమాండ్ జోన్లకు సేవలందించేందుకు అనుకూలంగా ఉందన్నారు. ఈ డీలర్‌షిప్, యూలెర్ మోటార్స్ ప్రధాన వాణిజ్య ఈవీలైన హైలోడ్ ఇవి స్టార్మ్ ఈ వి అమ్మకాలను చేస్తుందన్నారు . ఇవి ఎ ఐ ఆదారిత థర్మల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లు ఎ డి ఎ ఎస్ ఆధారిత భద్రతా సాంకేతికతను కలిగి ఉంటాయి, మా లక్ష్యం ప్రతి ఒక్కరికి %-% స్థానిక వ్యాపారాలు నుండి పెద్ద పరిమాణపు ఫ్లీట్ ఆపరేటర్ల వరకు %-%ప్రయోజనాన్ని అందించే ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలను అందించడమే.” లక్ష్యం అని వాణి రిఖీ మెహ్రా అన్నారు. భారత్‌లో 36 డీలర్‌షిప్‌లతో యూలెర్ మోటార్స్ వేగవంతమైన అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు %-% 2026 నాటికి వాణిజ్య ఈవీ విభాగంలో ముఖ్యమైన మార్కెట్ వాటాను పొందడాన్ని లక్ష్యంగా పెట్టుకుండి అని ఆమె అన్నారు.

## లిటిల్ ల్యాంబ్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురంలోని లిటిల్ ల్యాంబ్ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగాయి. ఈ సందర్భంగా బిషప్ రెవరెండ్ డా. కె. సుదర్శన్‌రావు, అసోసియేట్ పాస్టర్ రెవరెండ్ ప్రమోద్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ల్యాంబ్ చర్చి ప్రసిడెంట్ టి.ఎస్. బాబూరావు, వైస్ ప్రసిడెంట్ జార్జ్ ముల్లర్, సెక్రటరీ యం. భానుకిరణ్, జాయింట్ సెక్రటరీ ఎన్. జాన్ జయదాస్, రఘురామ్, జాకబ్ ప్రసాద్, కాంతా, రమేష్, విజయలక్ష్మి, లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

## బి . సి .ఐ కో-చైర్మన్ సదాశివ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం : బిసీఐ సభ్యుడు పి. విష్ణువర్ధన్ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కో-చైర్మన్, ప్రముఖ సీనియర్ అడ్వకేట్ శ్రీ వై.ఆర్. సదాశివ రెడ్డి పై బెంగళూరులో దాడి జరిగిన ఘటనను బిసీఐ సభ్యుడు మరియు రూల్స్ కమిటీ చైర్మన్ పీ. విష్ణువర్ధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సదాశివ రెడ్డి సుపరిచితమైన, అత్యున్నత నైపుణ్యం కలిగిన సీనియర్ కౌన్సిల్ అని అలాంటి వ్యక్తి పై శుక్రవారం బెంగళూరులోని తన చాంబర్‌లో, కేస్ ఫైళ్లను పరిశీలిస్తున్న సమయంలో ఓ వ్యాజ్యదారుడు చాంబర్‌లోకి ప్రవేశించి, ఇనుపరాడ్లతో దాడికి పాల్పడ్డాడు. ఇది న్యాయవాదుల మీద ఉన్న భద్రతపై తీవ్ర ఆందోళన కలిగించే ఘటనగా విష్ణు వర్ధన్ రెడ్డి పేర్కొన్నారు ."ఒక సీనియర్ అడ్వకేట్, బిసీఐ కో-చైర్మన్‌పై దాడి జరగడం అంటే, సాధారణ న్యాయవాదుల భద్రతపై ఎంతటి ప్రమాదం ఉందో సూచిస్తుందనీ, ఇది న్యాయవ్యవస్థ మీదే ముప్పుగా భావించాలి" అని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో, అడ్వకేట్ల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తక్షణమే అవసరం అని పి. విష్ణువర్ధన్ రెడ్డి మరొకసారి పేర్కొన్నారు. బిసీఐ తరఫున దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అమలులోకి తేవాలనుకున్న న్యాయవాదుల సంరక్షణ బిల్లు ను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో తక్షణమే ప్రవేశపెట్టాలని ఆయన కోరారు. బిసీఐ చైర్మన్ శ్రీ మన్నన్ కుమార్ మిశ్రా , తెలంగాణ బార్ కౌన్సిల్ గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ చట్టం కోసం విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నా, ఇప్పటికీ అమలులోకి రాలేదని ఆయన తెలిపారు. ఈ ఘటనకు కారణమైన దుండగుడిని వెంటనే అరెస్ట్ చేయాలని, కఠినమైన శిక్ష విధించాలంటూ పోలీసు అధికారులను ఆయన డిమాండ్ చేశారు. అలాగే, బిసీఐ సభ్యులు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు భద్రత కోసం విజ్ఞప్తి చేసిన వెంటనే వారికి పోలీసు రక్షణ కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 56,000 మంది న్యాయవాదుల భద్రత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే న్యాయవాదుల సంరక్షణ చట్టం ను రాష్ట్రంలో అమలులోకి తేవాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## దేశంలోని ప్రధాన పర్యాటక-యాత్ర స్థలాల సందర్శనకోసం హైదరాబాద్‌నుంచి భారత్ గౌరవ్ ట్రెయిన్- డి.ఎస్.జి.పి. కిశోర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దేశంలోని ప్రధాన పర్యాటక-యాత్ర స్థలాల సందర్శనకోసం ఇండియన్ రైల్వే శాఖ ఆధ్వర్యంలో సమ్మర్ స్పెషల్ టూరిస్ట్ ప్యాకెజి ట్రెయిన్‌ను హైదరాబాద్‌నుంచి దేశంలోని పలు ప్రాంతాల్లోగల పర్యాటక -యాత్ర స్థలాలను నేరుగా రైలులోనే సందర్శించేందుకుగాను ప్రత్యేక ప్యాకెజీకింద తగిన అవకాశం కల్పించిందని,ఈ ట్రెయిన్ ప్రత్యేకంగా హైదరాబాద్‌నుంచి "భారత్ గౌరవ్ టూర్స్"ను నడిపేందుకు ఇండియన్ రైల్వే శాఖ శ్రీకారంచుట్టిందని' జాయింట్ జనరల్ సెక్రెటరి టూరిజం డి.ఎస్.జి.పి. కిశోర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ట్రెయిన్‌ద్వారా భారతదేశంలోని ప్రధాన పర్యాటక,యాత్ర స్థలాలను ప్రత్యేక రైళ్ళద్వారా సందర్శించే అవకాశం కల్పించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ ట్రెయిన్ యాత్ర ప్యాకెజీల్లో రైలు ప్రయాణం,బస్సు ప్రయాణం,హోటల్,భోజనాలు, గైడ్ సేవలులతోకూడిన ఏర్పాట్లను ప్రత్యేకంగా కుంటాయన్నారు. పూర్తి వివరాలకు సికింద్రాబాద్‌లోని రైల్వే శాఖ కార్యాలయంను సంప్రదించాలని ఆయన కోరారు. ప్యాకెజీ-1లో ప్రత్యేకంగా హరిద్వార్,రిషికేష్,ఆనంద్‌పూర్,నైనా దేవి,అమృత్‌సర్,వైష్ణోదేవి మాత యాత్రకోసం ఒక్కో యాత్రికుడికి రూ.18,510లు చెల్లించవల్సి ఉంటుందని,ఈ యాత్ర రైలు ఈనెల 23వ తేదిన హైదరాబాద్‌నుంచి బయలుదేరి,మే,2వ తేదిన యాత్ర పూర్తిగా ముగుస్తుందన్నారు. యాత్ర ప్యాకెజీ -2లో పూరి,కోణార్క్,గయా, వారణాసి,అయోధ్య,ప్రయాగ్‌రాజ్‌యాత్రకోసం ఒక్కో యాత్రికుడు రూ.16,800లు చెల్లించవల్సి ఉంటుందని,ఈ యాత్ర రైలు మే,5వ తేదిన బయలుదేరి,మే,17వ తేదిన ముగుస్తుందని ఆయన తెలిపారు. యాత్ర ప్యాకెజీ-3లో అరుణాచలం, రామేశ్వరం, మదురై, కన్యాకుమారి,( తివేంద్రం,తిరుచ్చి,తంజావూర్ యాత్రలకు ఒక్కో ప్రయాణికుడు రూ.14,700లు చెల్లించవల్సి ఉంటుందన్నారు. ఈ యాత్ర రైలు మే,22వ తేదిన బయలుదేరి,మే,30వ తేదిన యాత్ర పూర్తిగా ముగుస్తుందని,ఈ ప్రత్యేక రైలు యాత్ర ప్యాకెజీకింద ఆసక్తిగల యాత్రికులు వెంటనే సికింద్రాబాద్‌లోని తమ రైల్వే కార్యాలయంను సందర్శించి, యాత్ర ప్యాకెజీ టిక్కెట్టును బుక్ చేసుకోగలరని ఆయన కోరారు.

# సూతన వక్ఫ్ చట్టం వెంటనే రద్దు చేయాలి

### శంషాబాద్లో ముస్లిం సంఘాలు శాంతియుత ర్యాలీ









శంషాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18) : ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ఉభయ సభల్లో వక్ఫ్‌చట్టంలో మార్పులు తెస్తు ప్రవేశపెట్టిన బిల్లును ఆమోదించింది. ఇది పూర్తిగా భారత దేశంలో ముస్లిం సమాజానికి పూర్తి విరుద్ధంగా ఉంది అందుకు చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని ముస్లిం సంఘాలు ఆందోళనలు నిరసనలు తెలుపుతున్నారు. ఇందులో భాగంగానే శంషాబాద్లో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం నుంచి బస్టాండు అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శంషాబాద్ మాజీ కౌన్సిలర్లు జహంగీర్ ఖాన్, మస్తాజ్ తాజ్బాబాలు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధాని ఆద్వర్యంలో ముస్లింలను టార్గెట్ చేస్తూ తీసుకుని వచ్చిన వక్ఫ్ సవరన నల్ల చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వెంటనే ఈ చట్టం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2014 నుంచి ముస్లింలే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం నడుపుతున్నారు. అందుకే ముస్లిం చట్టాలను తూట్లు పోడుస్తున్నారన్నారు. భారతదేశంలో ప్రజలు గంగాజమున తహతీబి అనే సోదర భావంతో వుండే వారిని నరేంద్ర మోడీ ప్రభుత్వం చిచ్చుపెడుతూ ఓటు బ్యాంకు రాజకీయాలకు తెరతీసిందన్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో దేశంలో పరిస్థితి అశాంతి నెలకొంటుందని హెచ్చరించారు. దేశంలో బిన్నత్వంలో ఏకత్వం దెబ్బ తీయడానికి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే వక్ఫ్ చట్టం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ నుంచి పార్టీలకు అతీతంగా ముస్లింలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## ఏడు మంది ట్రాన్స్ జెండర్స్‌ను పట్టుకున్న మీర్ పేట్ పోలీసులు

★రాత్రి వేళలో ట్రాన్స్ జెండర్స్ అసభ్యకర దుస్తులు ధరించి వికృత శ్రేష్టాలు

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 18): ట్రాన్స్ జెండర్స్ ను మీర్ పేట్ పోలీసులు ఏడు మందిని పట్టుకొని వారిపై చట్టపరంగా కేసు నమోదు చేశారు. మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మందమల్లమ్మ చౌరస్తా ఆర్ సి ఐ రోడ్డు వద్ద రాత్రి వేళలో రోడ్ల పక్కన ట్రాన్స్ జెండర్స్ ఆసభ్యకర దుస్తులు ధరించి,వికృత శ్రేష్టలు చేస్తూ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ, రోడ్డుపై వెళ్లే వారికి అసౌకర్యం కలిగిస్తున్నారనీ అనే సమాచారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురు వారం రాత్రి మీర్ పేట్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేసి మందమల్లమ్మ చౌరస్తా,ఆర్ సి ఐరోడ్డు వద్ద 07 మంది ట్రాన్స్ జెండర్స్ ను పట్టుకున్నమన్నారు. వారిపై చట్ట పరంగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఇదేవిదంగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ సీఐ నాగరాజు వెల్లడించారు.

## గావ్ చలో - బస్తీ చలో పాల్గొన్న కార్పొరేటర్








హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్లోని భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజి పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బిజెపి ఇచ్చిన పిలుపుమేరకు బిజెపి ఎస్సీ మోర్చా ఎల్.బి నగర్ అసెంబ్లీ కన్వీనర్ గుండె కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గావ్ చలో బస్తీ చలో కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొని ఈ కార్యక్రమం ద్వారా ప్రతీ ఇంటికి బీజేపీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చేరవేయాలని తెలిపారు. కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఆకుల పవన్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 500 నియామకాలతో ఎమ్వి కొత్త ఉత్పాదక కేంద్రం ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: సౌర శక్తి ఉత్పాదక రంగ సంస్థ ఎమ్వీ మరో కేంద్రాన్ని నెలకొల్పింది. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని సులిబెలెలో కొత్త ఉత్పాదన కేంద్రాన్ని ఆ సంస్థ ప్రారంభించింది. తాజా కేంద్రంతో ఎమ్వీ సౌర ఫలకాల సామర్థ్యం 6.6 గిగావాట్ పీక్ , సౌర కణాల సామర్థ్యం 2.5 గిగావాట్ పీక్‌కు చేరుకుంటాయి. కొత్త కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్వీ అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ డి.వి. మంజునాథ మాట్లాడుతూ... "దేశ పునర్వినియోగ శక్తి లక్ష్యాలకు మద్దతు ఇవ్వడంలో, సౌర ఉత్పాదనలో స్వావలంబన సాధించడంలో ఈ కేంద్రం కీలకం" అని తెలిపారు. సుమారు 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ కేంద్రం 500లకు పైగా కొత్త ఉద్యోగాలు సృష్టించనుంది. ఇందులో ఇంజినీర్లు, సీనియర్ నిర్వాహకులు, కర్మాగార నిర్వహణ సిబ్బంది, పరిపాలన సిబ్బంది ఉంటారు. ప్రస్తుతం ఎమ్మీలో 2,000 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఎమ్వీ ప్రెసిడెంట్, సీఈఓ సుహాస్ దొంతి మాట్లాడుతూ... "ఈ కేంద్రం మా ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచడమే కాక, సాంకేతిక పురోగతిని, వ్యాపార విస్తరణను మెరుగుపరుస్తుంది. ఆధునిక ఆటోమేషన్, నాణ్యతా నియంత్రణ, విభిన్న సౌర ఫలకాల తయారీ సౌలభ్యంతో ఈ యూనిట్‌ని రూపొందించాం" అని వివరించారు.




సమావేశం: బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో సంరచన, సంఘటన వర్క్ షాప్ జరిగింది. బీజేపీ రాష్ట అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన ఈ సభ నిర్వహించారు. బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి గీతా మూర్తి వర్క్ షాప్ కు సంబంధించిన వివరాలు అందించారు. రాష్ట్ర సంస్థా గత కార్యదర్శి చంద్ర శేఖర తివారి, ప్రేమేందర్ రెడ్డి, జిల్లాల అధ్యక్షులు, మరియు ఇతర పార్టీ నేతలు ఈ సమావేశం లో పాల్గొన్నారు. రవీంద్ర భారతి మేజర్ న్యూస్

# బల్దియా ఖైరతాబాద్ జోన్ పరిధిలో యువత-చిన్నారులనుంచి వేసవి క్యాంపులకు-క్రీడలకు విశేష ఆదరణ..

**▶▶ జోన్ పరిధిలో నాలుగు స్విమ్మింగ్ పూల్స్-9స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు-144 ప్లే గ్రౌండ్‌లో వేసవి విడిదికి ప్రత్యేక ఏర్పాట్లు ▶▶ జోన్ పరిధిలో యువతకు-చిన్నారులకు వేసవి విడిదికి ప్రత్యేక ఏర్పాట్లు ▶▶ జోనల్ కమీషనర్ సహకారంతో సమ్మర్ క్యాంపులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశాం-స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రహేనా బేగం**





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః
ప్రతి ఏటా వేసవి కాలంలో జి.హెచ్.ఎం.సి. ఆధ్వర్యంలో నగర యువతకు,చిన్నారులకు, మండుతున్న ఏండలనుంచి తగిన ఉపశమనంను కలిగించేందుకు బల్దియా స్పోర్ట్స్ విభాగం అధికారులు ప్రత్యేకంగా తగిన ఏర్పాటు చేస్తుంటారు. అందులో భాగంగానే బల్దియా ఖైరతాబాద్ జోనల్ (సెంట్రల్ జోన్ ) పరిధిలో స్పోర్ట్స్ అధికారులు వేసవి విడిదికి పూర్తి ఏర్పాట్లు చేపట్టడంవల్ల,జోన్ పరిధిలో యువత,చిన్నారుల ఆనందానికి హద్దులు లేకుండాపోయి, ఈవేసవి విడిదిలో ఎంతో ఆనందాన్ని పొందుతున్నారు. ఇప్పటికే బల్దియా స్పోర్ట్స్ అధికారులు ఖైరతాబాద్ జోన్ పరిధిలో వేసవి విడిదిని ఏర్పాటు చేయడంతో,ప్రతి నిత్యం యువత,చిన్నారులు ఎంతో ఆనందోత్సవంతో సమ్మర్ క్యాంపులను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నారు. నగరవాసులు నిత్యం శబ్ద కాలుష్యం,దుర్వాసన,కల్తీ ఆహారంవంటి వాటివల్ల స్వచ్ఛమైన గాలినికూడ పీల్చుకోలేకపోతున్న తరుణంలో, బల్దియా సెంట్రల్ జోన్ స్పోర్ట్స్ విభాగం అధికారులు సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేసి,యువతకు,చిన్నారులకు క్రీడలపట్ల ఆసక్తి కనబర్చడమేగాక, శారీరక,మానసిక ఆరోగ్యాన్ని సమకూర్చేందుకు తమవంతుగా సమ్మర్ క్యాంపులను నిర్వహిస్తున్నారు.



**యువతకు,చిన్నారులకు క్రీడల్లో-స్విమ్మింగ్‌లో ఉత్సాహం పెంచేందుకు జోనల్ పరిధిలో తొమ్మిది స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు.....**

ఖైరతాబాద్ జోన్ పరిధిలో మొత్తం 9 మేరకు స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు ఉన్నాయి. వాటిలో విజయనగర్‌కాలనీ,అమీర్‌పేట్ కాంప్లెక్స్‌ల్లో ప్రత్యేకంగా స్విమ్మింగ్ పూల్ సమ్మర్ క్యాంపులకు స్థానికులనుంచి విశేష ఆదరణ లభిస్తుందని స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రహేనా బేగం “మేజర్‌న్యూస్”కు తెలిపారు. చాదర్‌ఘాట్‌లోని విక్టోరియా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోకూడ ఔట్ డోర్-ఇండోర్ స్టేడియంల్లోకూడ క్రీడలకుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. కార్వాన్ తాళ్ళగడ్డలోని కబడ్డీ స్టేడియం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోకూడ ప్రత్యేకంగా కబడ్డీకోసం స్టేడియంలోను పూర్తిగా అందుబాటులోకి తీసుకువచ్చారు. అదేవిధంగా షేక్‌పేట్,గోల్కొండ,సనత్‌నగర్,రెడ్‌హిల్స్,హిందీనగర్‌ల్లోగల స్పోర్ట్స్ కాంప్లెక్సల్లోకూడ క్రీడలకు పూర్తిగా అందుబాటులో ఉంచామని,అందుకుగాను 22 మంది నిష్ణాతులైన కోచ్‌ల ఆధ్వర్యంలో యువతకు క్రీడలపట్ల మరింత ఆసక్తి కలిగేవిధంగా తీర్చిదిద్దుతున్నట్లు అసిస్టెంట్ స్పోర్ట్స్ డైరెక్టర్ రహేనా బేగం తెలిపారు. ఈ వేసవి విడిదిలో ఖైరతాబాద్ జోనల్ పరిధిలో మొత్తం 144 ప్లే గ్రౌండ్‌లు ఉన్నాయని,వాటిలో స్థానిక యువతకు,చిన్నారులు ఎంతో ఆనందోత్సవంతో ఆట,పాటలు ఆడుకునేవిధంగా గ్రౌండ్‌లను ముస్తాబు చేయడంతో, నిత్యం ఈ గ్రౌండ్లకు స్థానికులనుంచి విశేష ఆదరణ లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. జోనల్ పరిధిలో గోషామహల్ సర్కిల్ పరిధిలో23,మెహిదీపట్నం సర్కిల్ పరిధిలో 32,ఖైరతాబాద్ సర్కిల్ పరిధిలో 43,జూబ్లీహిల్స్ పరిధిలో30,కార్వాన్ సర్కిల్ పరిధిలో 16 ప్లే గ్రౌండ్‌లలో ప్రతినిత్యం యువత,చిన్నారులతో కిటకిటలాడుతున్నాయన్నారు.

**జోన్ పరిధిలో స్విమ్మింగ్ పూల్స్‌ల ప్రత్యేకతల వివరాలు ఇలా ఉన్నాయి.....**
వేసవి వచ్చిందంటేచాలు నగరవాసులు మండుటెండలనుంచి ఉపశమనంకోసం పడరానిపాట్లు పడుతుంటారు. ఇంకొందరైతే ఏకంగా స్విమ్మింగ్ పూల్స్‌లను ఆశ్రయించి,వేసవి తాపంనుంచి బయటపడుతుంటారు. నగరవాసులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు బల్దియా అధికారులు ప్రత్యేకంగా అమర్‌పేట్,సనత్‌నగర్,విజయనగర్‌కాలనీ,గోల్కొండలోగల స్విమ్మింగ్‌లను అందంగా ముస్తాబు చేశారు. ఇక్కడి స్పోర్ట్స్ కాంపెక్స్‌లోగల స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొట్టేందుకు,ఈత నేర్చుకునేందుకు స్పోర్ట్స్ అధికారులు సాధారణ ఫీజును వసూలు చేసి,వారిని వేసవి తాపంనుంచి తగిన సేద తీర్చేందుకు తమవంతు కృషి చేస్తున్నారు.





**జోనల్ కమీషనర్ అనురాగ్ జయంత్ సహకారంతో మరింత అభివృద్ధి పనులు- స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రహేనా బేగం....**

ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ అనురాగ్ జయంత్ సహకారంతో ఇప్పటికే జోన్ పరిధిలోని సనత్‌నగర్ స్విమ్మింగ్ పూల్‌ను అత్యాధునీక హంగులతో ఆహ్లాదకరంగా,అందంగా తీర్చిదిద్దడం జరిగిందని అసిస్టెంట్ స్పోర్ట్స్ డైరెక్టర్ రహేనా బేగం “మేజర్‌న్యూస్”కు తెలిపారు. జోన్ పరిధిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లనుకూడ ఆధునాతన పద్ధతిలో తీర్చిదిద్దడంలో జోనల్ కమీషనర్ సహకారంను తీసుకోవడం జరిగిందన్నారు. చాదర్‌ఘాట్‌లోని విక్టోరియా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను రీ మోడలింగ్‌కోసం సుమారు కోటి రూపాయలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందని,జఫర్ షా ప్లే గ్రౌండ్‌ను అభివృద్ధికి,విజయనగర్‌కాలనీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను రీ మోడలింగ్‌కు,షేక్‌పేట్ ఫ్లై ఓవర్‌వద్ద అండర్ బ్రిడ్జి కోర్ట్,గోల్కొండలో ఇంటర్నేషన్‌ల బాక్సింగ్ రింగ్ కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగిందని,ప్రతి నెల పెయిడ్ యూజర్లతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేసి,వారి సలహాలనుకూడ తీసుకుని సమస్యలను పరిష్కరించేదిశగా తగిన అడుగులు వేస్తున్నట్లు అసిస్టెంట్ స్పోర్ట్స్ డైరెక్టర్ రహేనా బేగం తెలిపారు.

జోన్ పరిధిలో ఏక్కడెక్కడ ఏ ఏ గేమ్స్‌ను నిర్వహిస్తున్నారో వాటి పూర్తి వివరాలు బల్దియా ఖైరతాబాద్ జోన్ స్పోర్ట్స్ విభాగం అధికారులు ప్రధానంగా వేసవిలో యువతకు,చిన్నారులకు కబడ్డీ,స్విమ్మింగ్‌పూల్,హాకీ,బ్యాడ్మింటన్,టెబుల్ టెన్నీస్,వాలీబాల్,ఖోఖో,క్యారం,చెస్,ఫుట్‌బాల్,షూటింగ్,క్రికెట్ తదితర ఆటలను ఆడేందుకు పూర్తి ఏర్పాట్లు చేయడంతో,ఈ క్రీడలకు యువతనుంచి,చిన్నారులనుంచి మంచి స్పందన వస్తుందని స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రహేనా బేగం తెలిపారు.ఫుట్‌బాల్‌కోసం తాళ్ళగడ్డ కబడ్డీ స్టేడియంను,షూటింగ్‌కోసం అమీర్‌పేట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పూర్తి ఏర్పాట్లు చేయడంవల్ల,స్థానికులు వీటిని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నారని ఆమె తెలిపారు. ఏక్కడెక్కడ వివిధ రకాల క్రీడలు అందుబాటులో ఉన్నాయో,తెలుసుకుని,ఆడేందుకుగాను టఇౌట్టట.జజిర్ఘుఛి.జౌ౧.జీు అనే వెబ్‌సైడ్‌లో ఆసక్తిగల యువత,చిన్నారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,మరిన్ని వివరాలకు ఫోన్ 8639457193 అనే నెంబర్‌ను సంప్రదించాలని బల్దియా స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రహేనా బేగం కోరారు.

